@vaartanews @mvnewstv

www.mivaartanews.com
TGBIL/25/A0512

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

ఆదివారం
27 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :85
పేజీలు : 12 వెల : 5/-

MN MEDIA PUBLICATION PVT LTD

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |






## బీజేపీకి అవసరమైన చోటే

# ఓట్ల చోరీ

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్
- తన ఓటును కూడా తొలగించే కుట్ర జరిగింది
- మహారాష్ట్ర, కర్ణాటకలో కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తుంటే.. ఇతర రాష్ట్రాల్లో అదే పరిస్థితి ఎందుకు కనిపించడం లేదు
- బీజేపీ ఏ రాష్ట్రంలో గెలవాలనుకుంటే అక్కడే గెలుస్తోంది
- సర్‌పై యువతలో ఆందోళన ఉంది..
- అందుకే జెన్‌జీ తరహా నిరసనలు రోడ్లపైకి వస్తున్నాయి

హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై తెలంగాణ కాంగ్రెస్ పోరును మరింత ఉధృతం చేసింది. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి అవసరమైన చోట ఓట్ల చోరీ - మిగతా 11లో

## మన్మోహన్‌సింగ్ జీవితం అన్ని తరాలకు


# ఒక స్ఫూర్తి

- మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి
- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి
- దేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్
- దేశ ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవి
- దేశ అత్యున్నత పురస్కారంతో ఆయనను సత్కరించక పోవడం బాధాకరం
- తరతరాలకు దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్
- దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టింది మన్మోహన్ సింగ్



హైదరాబాద్

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి మీకున్న అభ్యంతరమేమిటని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశ అత్యున్నత పురస్కారంతో ఆయనను సత్కరించక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం భారత్ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్ వద్ద డాక్టర్ మన్మోహన్ సింగ్ క్యాంస విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సీఎం మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని అన్నారు. - మిగతా 11లో



## ఫారం-6లో చట్ట, రాజ్యాంగ

# విరుద్ధమైన మార్పులు

- సీఈసీ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారు
- సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ ఆగ్రహం
- ఫారం 6లో ఆయన చట్ట, రాజ్యాంగ విరుద్ధమైన మార్పులు చేశారని మండిపాటు
- ఓటరు నమోదు ప్రక్రియలో ఈసీ చేసిన మార్పులతో జెన్‌జీ ఓటర్లకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆరోపణలు

# నాగాలాండ్‌లో కల్తీ మద్యం కలకలం..

- రెండు రోజుల్లో 19 మంది మృతి
- ఘటనపై సిట్ దర్యాప్తు ప్రారంభం
- మద్యం నమూనాలు ఫోరెన్సిక్ పరీక్షలకు తరలింపు
- 19 మందిని అరెస్టు చేసిన పోలీసులు
- దాదాపు 3 వేల బాటిళ్ల స్వాధీనం
- అనుమానిత మద్యం సేవించొద్దని పోలీసుల హెచ్చరిక






## 'సర్' నోటీసులు.. అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు

- నోటీసులు అందుకున్నవారు బీఎల్‌వోను కలవక్కర్లేదు.. బీఎల్‌వోలే ఓటర్లక ఇళ్లకు వస్తారు
- రాత్రి షెల్టర్లు, కార్మికులు, పేదలు, నిరాశ్రయుల కోసం డీఈవోలు సహాయ కేంద్రాలు, స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- ఎస్ఐఆర్ కాకుండా ఇతర సమయాల్లో సాధారణ నియమాల ప్రకారం ఫామ్‌లు వాడాలి
- ఈసీఐనెట్‌ను సీనియర్ డీఈసీ అధ్యక్షతన కమిటీ సమీక్షిస్తుంది
- ఎస్ఐఆర్ 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తయింది
- ఓటర్లు, యువకులు కంటిన్యుయస్ అప్‌డేషన్ ద్వారా పేరు చేర్చుకోవచ్చు

## తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి

# ఐలమ్మ నిలువెత్తు రూపం

- చాకలి ఐలమ్మ 131వ జయంతి
- ఘన నివాళి అర్పించిన కేసీఆర్
- నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన వీరవనిత అని కేసీఆర్ కితాబు
- ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని వ్యాఖ్య
- ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరం
- తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉంది




హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ - మిగతా 11లో

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు

# రంగం సిద్ధం

**2027 వర్షాకాలానికి ముందే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి**



- ఎన్‌డీఎస్ఏ అభ్యంతరాలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకున్నాం
- గ్రౌటింగ్ ద్వారా మూడు బ్యారేజీల పునాదుల బలోపేతం చేస్తాం
- స్టిల్లింగ్ బేసిన్ల పొడిగింపు, కొత్త కట్-ఆఫ్ వాల్స్ నిర్మాణం చేపడతాం
- నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం
- 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు
- భద్రత, నాణ్యతలో రాజీ లేదన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్

కాళేశ్వరం బ్యారేజ్‌ల పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు. నవంబర్ మధ్య నాటికి మూడు బ్యారేజ్‌ల పునరుద్ధరణ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పనుల పునరుద్ధరణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ఉత్తమ్.
2027 వర్షాకాలానికి ముందే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి చేస్తాం. మూడు బ్యారేజీల పునరుద్ధరణ - మిగతా 11లో



## పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు మరింత సమయం ఇవ్వండి

- లోక్‌సభ స్పీకర్‌కు జితిన్ రామ్ మాంజీ లేఖ
- సభలో కీలక బిల్లులపై చర్చ జరిగే సమయంలో ఎస్సీ, ఎస్టీలకు అదనపు సమయం ఇవ్వాలన్న మాంజీ
- తమ సామాజిక వర్గానికి తగినంత సమయం అవసరమన్న మాంజీ
- తమ అభ్యర్థనను సీరియస్‌గా పరిగణించాలని విన్నపం

# పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు

- ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?
- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు
- పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు




## సంపాదకీయం

# మంత్రులకు అసలైన అగ్ని పరీక్ష

న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం సేవా తీర్థ్ వేదికగా కేంద్ర మంత్రులందరితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు నిర్వహించిన ఉన్నత స్థాయి మేధోమథన సదస్సు హాట్ టాపిక్ అయింది. ఎన్డీయే-3 ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి మంత్రుల మండలితో ప్రధాని ఇంతటి సుదీర్ఘ అంతర్గత సమీక్ష నిర్వహించడం ఇదే ప్రథమం. కేవలం విధానపరమైన నిర్ణయాలకే పరిమితం కాకుండా.. గత కొన్ని నెలలుగా వివిధ మంత్రిత్వ శాఖల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న వేగం, వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్ అమలుపై మోదీ లోతుగా సమీక్షించారు. కేంద్ర మంత్రులను ఎనిమిది ప్రత్యేక బృందాలుగా విభజించి, ప్రతి గ్రూపుతో విడివిడిగా సంభాషిస్తూ క్షేత్రస్థాయి ఫలితాలు ఎలా ఉన్నాయో కూలంకషంగా ఆరా తీశారురెండు రోజుల మేధోమథన సదస్సు ప్రధానంగా పరిపాలనా సంస్కరణలు, ప్రజా సంక్షేమ పథకాల డెలివరీ మెకానిజం చుట్టూనే తిరిగింది. బ్యూరోక్రసీపై పూర్తిగా ఆధారపడటం మానుకోవాలని, మంత్రులు స్వయంగా ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించాలని మోదీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. యువత, మహిళలకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి ఎంతవరకు చేరుతున్నాయన్న దానిపై గ్రౌండ్ రిపోర్టులు తెప్పించుకుని పరిశీలించారు. శాఖల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని, ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. తాజా సమీక్షలో పలువురు మంత్రుల పనితీరు ఆశాజనకంగా లేదని తేలడంతో పాటు, కొందరి పోర్ట్‌ఫోలియోల్లో ఆశించిన వేగం కనిపించలేదన్న నివేదికలను ప్రధాని నేరుగా వారి ముందే ఉంచినట్లు సమాచారం.ఈ భారీ కసరత్తు పూర్తవడంతో కేంద్ర కేబినెట్‌లో ఎవరిని ఉంచాలి? ఎవరిని సాగనంపాలి? అనే అంశంపై ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నాయకత్వానికి ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల తర్వాత కూటమి భాగస్వామ్యాల లెక్కలతో ఏర్పడిన మంత్రివర్గంలో కొందరికి అదనపు బాధ్యతలు ఉండగా, మరికొందరు ఆశించిన స్థాయి పనితీరును కనబరచలేకపోయారు. రాబోయే పలు కీలక రాష్ట్రాల శాసనసభ ఎన్నికల సమీకరణాలు, సామాజిక సమతుల్యత, పాలనా సామర్థ్యమే గీటురాయిగా మంత్రుల ర్యాంకింగ్‌లు, రిపోర్ట్ కార్డులను సిద్ధం చేశారు. ఆశించిన ఫలితాలు ఇవ్వని పలువురు మంత్రులను కేబినెట్ నుంచి తప్పించి పార్టీ సంస్థాగత బాధ్యతలకు పరిమితం చేయవచ్చని తెలుస్తోందికేంద్ర మంత్రివర్గంలో పెను మార్పులు, చేర్పులు త్వరలోనే ఉండబోతున్నాయన్న సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. దాదాపు 15 నుంచి 17 కొత్త ముఖాలకు కేబినెట్ లేదా సహాయ మంత్రుల హోదాలో చోటు కల్పించవచ్చని, యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తూనే పనితీరు బాగున్న కొందరు సహాయ మంత్రులకు పదోన్నతులు కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సంస్కరణల అమలు, వికసిత్ భారత్-2047 ప్లాన్ అమలుపై సమీక్ష నిర్వహించి,, కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఈ చింతన్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. అలాగే జాతీయ స్దాయిలో తాజా రాజకీయ పరిణామాలు, మంత్రుల పనితీరు సమీక్ష, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వ ప్రాధాన్యతలు మార్చుకోవడంపై ఫోకస్ చేసే అవకాశం ఉంది. మరోవైపు విజన్-2047 స్వల్పకాలిక, దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడానికి రంగాల వారీగా 10 కార్యదర్శుల బృందాలను ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ.. వాటిపై ఇవాళ మరోసారి ప్రజంటేషన్లు తీసుకునే అవకాశం ఉంది. అలాగే జంతర్ మంతర్ ఆందోళనల తర్వాత మంత్రుల పనితీరుపై ప్రధాని మోడీ రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని కోరుతున్నారు. అంతే కాదు వీటిపైనా నివేదికలు తెప్పించుకుంటున్నారు. తాను కూడా స్వయంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజా నివేదికల ఆధారంగా మంత్రుల పనితీరును ప్రధాని కొలవబోతున్నారు. అలాగే దీంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని చింతన్ శిబిర్ లు కూడా ఏర్పాటు చేస్తామని సంకేతాలు ఇస్తున్నారు. ఇవన్నీ అంతిమంగా కేబినెట్ లో మార్పులపై మంత్రుల్లో వస్తున్న వ్యతిరేకతను వాడుకుంటూ ప్రక్షాళనకు ప్రధాని దారులు తెరుస్తారనే చర్చ కూడా జరుగుతోంది. అదే జరిగితే త్వరలో చేపట్టే కేబినెట్ ప్రక్షాళనపై చింతన్ శిబిర్ రిపోర్టుల ప్రభావం కూడా ఉండబోతోంది. సమయంలో కీలక భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జేడీయూలతో పాటు ఇతర ఎన్డీయే మిత్రులకు ప్రాతినిధ్యం పెంచడం లేదా అదనపు శాఖలు కేటాయించే కసరత్తు కూడా కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఈ చింతన్ శివిర్ కేవలం సమీక్ష మాత్రమే కాదని, మోదీ మార్క్ నిర్దాక్షిణ్య ప్రక్షాళనకు వేసిన బలమైన పునాది అని గట్టిగానే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మానవాళిపై ఏఐ ప్రభావం ఎలా?



ప్రపంచంలో ఏం జరుగుతున్నదో మీరంతా గమనిస్తున్నారా? మీరు సరిగా నిద్రపోతున్నారా? నేనయితే సరిగా నిద్ర పోవడంలేదు. ఒక కీలకమైన నాగరికతకు సంబంధించిన మార్పును పరిశీలిస్తున్నాను. ఇలాంటి క్లాస్‌లు చెప్పడం, కోర్సులు మనుగడ సాగిస్తాయని అనుకుంటున్నారా? ఇది కోర్సుకు, మీకు, నాకు సంబంధించిన విషయం కాదు, ఇది మానవాళికి సంబంధించిన అంశం. ఇప్పుడు మనమంతా ఒక కొత్త నాగరికతకు సంబంధించిన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాం. దీన్ని ప్రజలు గమనిస్తున్నారో, లేకపోతే నేనే ఓ గోడపై దెయ్యం బొమ్మను చిత్రీకరిస్తున్నానో తెలియడంలేదు. అసలు ఏం జరుగుతున్నదో మీరు గమనిస్తున్నారా? ఏఐ విషయంలో చాలా రకాల వేదాంతపరమైన, తాత్వికమైన, మనుగడకు సంబంధించిన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఒకవేళ విజ్ఞానం, ఆలోచించడం అనేవి వాణిజ్య వస్తువులుగా మారితే, మన మనుగడకు అర్థమేముంటుంది? ఇన్నాళ్లూ మానవులుగా మనం మేధస్సు కలిగిన వాళ్లం అని అనుకుంటూ ఉన్నాం. ఇప్పుడు యంత్రాలు కూడా అదే పనిచేస్తున్నాయి. సరే, అదొక తాత్వికమైన వాదన. కానీ ఆర్థికపరమైన పరిణామాల గురించి ఆలోచించండి. నా జీవితంలో ఏం జరుగుతున్నదో చెప్తాను. నేను సిబ్బందిని నియమించుకోవడం ఆపేశాను. ఎందుకంటే మనుషులు ఇకపై పనిని సులభతరం చేసేవారిగా కాకుండా, అడ్డంకులుగా మారారు. నా కోసం వంద మంది ఏఐ ఏజెంట్స్ సమాంతరంగా పని చేస్తుంటే, నేను సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరమేమున్నది? నాకు ఒక ఆలోచన వచ్చింది. నేను 100 మంది ఏజెంట్లను స్పిన్ చేసి, మరికొన్ని క్లాట్ సబ్‌స్క్రిప్షన్‌లను పొందుతాను.

ఇక మనుషుల అవసరమేముంటుంది? కొన్ని రోజుల క్రితం నేను హింటన్ ప్రసంగం విన్నాను. ఆయన ఏం చెప్పారంటే మేధస్సు వ్యాపార సరుకైతే, అది చౌకకు దొరికితే, ఆలోచన కూడా తక్కువ ధరకు లభిస్తే ఏం జరుగుతుంది? అనేది వివరించారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థ అంతా కూడా మేధస్సు, జ్ఞానం మీద ఆధారపడి నడుస్తున్నది. ఇప్పుడు అది వ్యాపార వస్తువుగా మారి, చౌకగా దొరికితే తర్వాత పరిస్థితి ఏంది? ఒక గొప్ప ఆలోచన దృక్పథం ఏందంటే, ఏఐ ద్వారా చాలా పెద్దఎత్తున ఉత్పత్తి జరుగుతుంది. ఎందుకంటే ఉత్పత్తి ఖర్చు తగ్గిపోతుంది కాబట్టి. ఇలాంటి పరిస్థితిలో ఎవరైనా సంతోషంగానే ఉంటారు కదా! కానీ అది జరుగుతుందా? హింటన్ వాదన ఏందంటే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి అనేది ప్రతి ఒక్కరికీ సంతోషంగా మారలేదు. ఇది కేవలం ఎక్కువ ఉత్పత్తి ఉన్నవాళ్లకు, ఏమీ లేని వాళ్లకు మధ్య విభజనను మాత్రమే సృష్టిస్తుంది.

ప్రతిభ ఆధారిత వ్యవస్థలో సమయం, శ్రమను వెచ్చించి కొందరు జ్ఞానం పొందుతారు. సమాజంలో నైపుణ్యం ఆధారంగా అంచెలవారీ వ్యవస్థ ఉన్నది. ఇప్పుడు అది తొలగించి చూడండి. మనుషులంతా సమానం, కొందరు 'ఎక్కువ' సమానం అవుతారు. ఎందుకంటే ఆ కొందరు మేధస్సును సృష్టించగలరు కాబట్టి. మీకు తెలుసా? జీపీటీ ఆస్ట్రా జీపీ 6 అనేది లక్ష జీపీయూలను ట్రైన్ చేసింది. మన దేశం కూడా లక్ష జీపీయూలను కలిగి లేదు. ఎవరైతే అలాంటి వ్యవస్థను నియంత్రించగలరో వాళ్లే జాగీర్దారుల తరహాలో తయారవుతారు. ఏ వస్తువులు ఎక్కడికి వెళ్లాలో నిర్ణయిస్తారు. అప్పుడు ఏం జరుగుతుంది? ప్రపంచంలో 50 ఏండ్లుగా ఏర్పడిన తరహా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇప్పటికే ఉద్యోగాల తొలగింపును చూస్తున్నాం.. ఇంకా చూస్తాం.

కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వవు, అప్పుడు యూనివర్సిటీలు ఏం చేయాలి? ప్రభుత్వాలు ఏం చేయాలి? అసలు యూనివర్సిటీల్లో ఏం బోధించాల్సి ఉంటుంది? విద్యార్థులను క్లాస్‌రూమ్‌లో కూర్చోబెట్టి అల్గారిథం రాయాలని చెప్పాల్సిన అవసరం ఏముంటుంది? మనుషులుగా మనకు ఎలాంటి అవకాశాలు లేకపోతే, మనం ఏం చేయాలి? ఆర్థికశాస్త్రాన్ని ఎలా నిర్వహించాల్సి ఉంటుంది? క్రమంగా వస్తు మార్పిడి పద్ధతి వస్తుందేమో!

నేనొక ఆర్టికల్ చదివాను. అందులో ఏమున్నదంటే! ప్రతి ఒక్కరికీ ఉండటానికి చోటు, తినడానికి తిండి, వినోదం కోసం ఏవైనా యూట్యూబ్ వీడియోస్ చూసుకునే అవకాశం కల్పిస్తే అందరూ సంతోషంగా ఉంటారా? ఉండము. రోడ్ల మీదకు వచ్చి ఫైట్ చేస్తాం. ఎందుకు అంటే.. ఏమో చెప్పలేం. సమాజం ఎక్కడికి పోతున్నదో కూడా అర్థం కావడంలేదు. ఇలాంటి చర్చలు జరుగాలి. ఎవరో ఒకరు ఏదో చేయాలి. ఇప్పుడిదంతా తాత్వికమైన చర్చగా మారింది. మరో వాదన కూడా ఉన్నది. నా భార్య తరచుగా అడుగుతూ ఉంటుంది. కాలిక్యులేటర్లు వచ్చాయని మనం కూడికలు, తీసివేతలు వంటివి నేర్చుకోవడం మానేయలేదు కదా అని. నిజమే కదా, అది సరైన వాదననే. ఇక మీరంతా నా క్లాస్‌రూమ్‌కు రాకపోయినా ఏఐ ద్వారా నేర్చుకునే అవకాశం ఉంటే, రావాల్సిన అవసరమేముంటుంది? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి. మా కూతురు చెప్తున్నది. జీపీటీ బెస్ట్ టీచర్, మీకంటే ఓపికగా సమాధానం చెప్తున్నది.

ఎన్నిసార్లు అడిగినా విసుక్కోకుండా, తిట్టకుండా నేర్పిస్తున్నది అని అంటున్నది. అవన్నీ కూడా సరైన వాదనలే కదా! ఇంకా మౌలిక ప్రశ్న ఏందంటే.. అసలు మనం ఎందుకు నేర్చుకోవాలి? అనేది ఒక ప్రశ్న అయితే, ఏం నేర్చుకోవాలి? అనేది ఇంకో ప్రశ్న. అలాగే మీరంతా నేర్చుకోవడానికి ఇక్కడికి ఎందుకు వచ్చారు. సరే, మనుషులు సోషల్ యానిమల్స్ కాబట్టి, సోషలైజ్ కావడానికి వచ్చామంటే ఓకే. సోషలైజ్ కావడానికే అంటే పార్క్‌కు పోవచ్చు, యూనివర్సిటీకే ఎందుకు వచ్చారనేది మరో ప్రశ్న కదా! యూనివర్సిటీ అంటే మేధోపరమైన అంశాలపై చర్చిస్తూ ఉత్తేజం పొందే స్థలం అని చెప్పడం బాగుంది కదా! సాంకేతిక రంగంలో వచ్చే మార్పులు కింది నుంచి పైస్థాయికి ఉండవు. పై నుంచి కిందికి ఉంటాయి. కాబట్టి ఇలాంటి అంశాలపై ముందుగా మనలాంటి వాళ్లం చర్చించుకోవాల్సిన అవసరమున్నది. దీనిపై అంతా చర్చించుకోవాలి. ఎందుకంటే అందరిలోనూ ఆందోళన వ్యక్తమవుతున్నది.

నా అభిప్రాయం ప్రకారం మనలో తగినంత సృజనాత్మకత లోపించింది. ఉదాహరణకు ఒక తరగతి గదిలో 100 మంది విద్యార్థులు ఉన్నారని అనుకుందాం. మనం వారికి 100 వేర్వేరు సమస్యలను ఇచ్చి, వారి ప్రతిభను అంచనా వేయడానికి ఒకటే పద్ధతిని అనుసరించగలమా? లేదు. చివరికి మనం ఇచ్చే గ్రేడ్ అనేది పూర్తిగా వ్యక్తిగత అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. ఒకవేళ నేను మీకు ఒక ఓపెన్ ప్రాబ్లమ్ ఇచ్చి, మీకు నచ్చినట్టుగా పరిష్కరించండి అని అడిగాను అనుకోండి. అప్పుడు ఆ 100 మంది విద్యార్థులూ ఒక లార్జ్ లాంగ్వేజ్ మాడల్‌కు ఒక ప్రాంప్ట్ ఇచ్చి, దాని ద్వారా వచ్చిన సమాధానాన్ని సబ్మిట్ చేస్తే, నేను వాటిని ఎలా విశ్లేషించాలి? ఎవరికీ తెలియదు. అసలు ఈ కంపెనీలు, ఈ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ప్రస్తుతం ఏం చేస్తున్నారు? అందుకే నేను ఆర్థిక వ్యవస్థ గురించి అడిగాను. రానున్న ఐదేండ్లలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉండబోతున్నది? దీనికి మన దగ్గర ప్రస్తుతానికి సమాధానం లేదు. అసలు మనం ప్రజలకు దేని కోసం శిక్షణ ఇవ్వాలి? మన చర్చ మొదలు పెట్టినప్పుడు నేను అడిగిన ప్రశ్న అదే కదా. సరైన ప్రాంప్టింగ్ కోసమా? అసలు సరైన ప్రాంప్టింగ్ అంటే ఏమిటి? ఒక సమాజంగా, మానవులుగా మన లక్ష్యం ఏంది అని ఆలోచిస్తే.. మనం ఎటువైపు వెళ్తున్నామో, అసలు మనం పరిష్కరించాల్సిన సమస్య ఏమిటో నాకు స్పష్టంగా తెలియడంలేదు.

చారిత్రకంగా చూస్తే, విశ్వవిద్యాలయాలు ఎలా రూపుదిద్దుకున్నాయో మీకు తెలుసు కదా! సోక్రటీస్ వంటి వారు తమ చుట్టూ కొందరు తెలివైన వారిని చేర్చుకుని, రకరకాల విషయాలపై చర్చించేవారు. మనం ఇప్పుడు చేస్తున్నది కూడా సరిగ్గా అదే కదా. నిజంగా నేర్చుకునే విధానం ఇలాగే విషయాలపై చర్చ ద్వారా ఉండాలని నా అభిప్రాయం. కేవలం ఐదుగురు సభ్యులను మాత్రమే ఒక కోర్సులో చేర్చుకుని, ఒక బృందంగా కలిసి పని చేసి, తదుపరి బిలియన్ డాలర్ల వ్యాపారాన్ని నిర్మించే పద్ధతిని అనుసరించవచ్చు కదా. ఒకవేళ ఆ కోర్సులో 100 మంది నమోదైతే అప్పుడు పరిస్థితి ఏంది? అన్ని రకాల నైపుణ్యాలు కలిగిన ప్రజలు ఉన్న దేశంలో మనం ఏం చేస్తాం? బహుశా గిట్‌హబ్‌లో మీరు రూపొందించిన ప్రాజెక్టుకు ఎన్ని స్టార్స్ వచ్చాయనే దాని ఆధారంగా మీకు గ్రేడ్ ఇస్తామని వారికి చెప్పవచ్చు. ఇటీవల ఒక స్కూల్‌లో టీచర్స్ డే ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి నన్ను ఆహ్వానిస్తే వెళ్లాను. అక్కడ అటెండెన్స్ అనే సిస్టమ్ తీసేస్తే, ఎంతమంది స్టూడెంట్స్ స్కూల్‌కు వస్తారు? అని నిర్వాహకులను నేనొక ప్రశ్న అడిగాను. వాళ్లు షాక్ అయ్యారు. నేను హైస్కూల్‌కు వెళు న్నప్పుడు జైలుకు వెళ్తున్నట్టు ఫీలయ్యేవాడిని. ఆ పరిస్థితిని చాలా ద్వేషించేవాడిని. మీలో కూడా చాలామందికి ఇలాంటి అనుభవమే ఉండి ఉంటుంది. మనం సంతోషం లేని ప్రదేశాలను ఎందుకు సృష్టిస్తున్నాం. విద్యార్థులు వికాసదశలో ఉన్నప్పుడు స్కూల్‌కు వెళ్లి 8 గంటలు గడిపి, బాధాకరమైన మనస్సుతో తిరిగి ఇంటికి రావడం చూస్తున్నాం. ఇక అలాంటి పరిస్థితినే యూనివర్సిటీలో కూడా చూస్తే మనం ఏదో తప్పు చేస్తున్నట్టే కదా! ఇక్కడ మీకొక చిన్న కథ చెప్తాను. అది బిచ్చి అనే కన్నడ రచయిత రాశారు. నాలుగైదేండ్ల పిల్లవాడు, తన తల్లితో నడుస్తూ వెళ్తున్నాడు. ఓ గొర్రెను బలి ఇచ్చేందుకు లాక్కెళ్తుండటాన్ని చూశాడు.

వేసి ఉన్నాయి, దాన్ని బాజాభజంత్రీలు వాయిస్తూ తీసుకెళు న్నారు. ఆ పిల్లవాడు ఆసక్తితో అతడిని తల్లిని ఇలా అడిగాడు. 'ఆ గొర్రెను ఎక్కడికి తీసుకెళ్తున్నారు?' అని. ఆ తల్లి చాలా విషాదకరమైన మొహంపెట్టి, 'ఆ గొర్రెను బలి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నారు' అని చెప్పింది. అప్పుడు ఆ పిల్లవాడు ఏమన్నాడంటే 'అవునా.. అంతేనా.. నేనింకా ఆ గొర్రెను స్కూల్‌కు తీసుకెళ్తున్నారు అనుకున్నాను' అని సమాధానం చెప్పాడు. అంటే బలి ఇవ్వడం కంటే స్కూల్‌కు తీసుకెళ్లడం దారుణం అని ఆ పిల్లవాడి భావన. నేను కూడా స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టపడేవాడిని కాదు. హైట్ ఉండటం వల్ల వెనుకబెంచీలో కూర్చునేవాడిని. ఫిలాసఫీ పుస్తకాలు చదువుకునేవాడిని. క్లాస్ రూమ్ పాఠాలు బోర్ కొట్టేవి. వంద మందిని కూర్చోబెట్టి ఒక వ్యక్తి ప్రసంగించే తరహా వాతావరణాన్ని సృష్టించాం. అందుకే మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు క్లాస్‌కు ఎందుకు వస్తున్నారు? అని. నా పదేండ్ల టీచింగ్ కెరియర్‌లో ఇలాంటి చర్చ ఎప్పుడూ చేయలేదు. ఇప్పుడు సమయం వచ్చిందనిపించి, చెప్పాను. ఇప్పుడు కూడా చెప్పకపోతే మనల్ని మనం మోసం చేసుకున్నట్టు అవుతుంది కదా!

# సహజీవన రాగం సాధ్యమా?

ఆర్థిక రంగం మొదలు కృత్రిమ మేధ (ఏఐ) వరకూ అన్నిటా పరస్పరం హోరాహోరీ తలపడుతున్న బలమైన ప్రత్యర్థులు అమెరికా, చైనాలు నాలుగు నెలల వ్యవధిలో రెండోసారి కరచాలనం చేసుకున్నాయి. మొన్న మేలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ చైనాలో పర్యటించగా... మూడు రోజుల దౌత్య పర్యటన కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ బుధవారం వాషింగ్టన్ వచ్చారు. ఆయనకు రెండురోజులూ ఘనసత్కారాలే దక్కాయి. కెమెరాల ఎదుట అధినేతలిద్దరూ చిరునవ్వులు చిందించటం కూడా చూడముచ్చట గానే ఉంది. కానీ రెండు దేశాల మధ్యా ఉన్న సమస్యలు గానీ,వాటి కారణంగా ఇప్పటికే పేరుకు పోయిన విభేదాలు గానీ చిన్నవేం కాదు. అవి సంక్లిష్టమైనవి, సామరస్య పరిష్కారానికి ఓపట్టాన లొంగనివి. 60వ దశకంలో నాటి రష్యా అధినేత నికితా కృశ్చేవ్ ప్రతిపాదించిన 'మూడు శాంతుల' ప్రతిపాదనలో ఒకటైన 'శాంతియుత సహజీవనం' సూత్రాన్ని గుర్తుకు తెచ్చేలా సంఘర్షణకన్నా సహకారమే ఇద్దరికీ లాభదాయకమని షీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. అప్పట్లో కృశ్చేవ్‌కు రానట్టే జిన్‌పింగ్‌కు కూడా ట్రంప్‌నుంచి అనుకూల స్పందనేమీ రాలేదు. కానీ ఇరుపక్షాలూమరింత సమతూక వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకోవటానికి కలిసి పనిచేస్తున్నాయని ట్రంప్ అన్నారు. ఎగుమతులు పెంచటానికీ, ఆర్థికాభివృద్ధి సాధించటానికీ చైనా ప్రభుత్వం అక్కడి తయారీ రంగ పరిశ్రమలకు భారీయెత్తున సబ్సిడీలిస్తోంది. దాంతో చవగ్గా కార్లు, సౌరశక్తి ప్యానెళ్లు, ఖనిజాలు, ఉక్కు, ఇతర రకాల సరుకులు పాశ్చాత్య మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఈ వ్యూహం అమెరికానూ, పాశ్చాత్య దేశాలనూ తీవ్రంగా దెబ్బ తీస్తోంది. దీన్ని తగ్గించేందుకు తొలి ఏలుబడిలో ట్రంప్ చేసిన ప్రయత్నాలు కొంత వరకూ ఫలితాన్నిచ్చాయి. నిరుడు దీన్ని మరింత నియంత్రించేందుకు 25 శాతం అదనపు సుంకాలు విధించారు. వాటి కారణంగా సరుకుల వరద తగ్గిన మాట వాస్తవమే అయినా, దాదాపు 40 పాశ్చాత్య దేశాల మీదుగా ఆ వస్తువులు వెల్లువెత్తటం ట్రంప్‌కు తలనొప్పిగా మారింది. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగానే చైనా ఇదంతా చేస్తోంది. ఎవరెంతగా మొత్తుకుంటున్నా విదేశాలతో నిరుడు చైనా వాణిజ్య మిగులు లక్ష కోట్ల డాలర్ల పైమాటే. ఈమధ్యే అమెరికా మాజీ ఆర్థికమంత్రి జానెట్ ఎలెన్ అంతంతమాత్రంగా ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం 'చైనా షాక్'తో మరింత కుంగటం ఖాయమని చేసిన హెచ్చరిక వర్తమాన స్థితికి అద్దం పడుతోంది. చైనా సరుకులపై వ్యామోహంతగ్గించుకోమంటూ జనానికి చేసే హితబోధలేమీ పనిచేయటం లేదు. 'మాగా' పేరు చెప్పి ఆవేశంతో ఊగిపోయేవారు సైతం ఈ విషయంలో ట్రంప్ మాటల్ని బేఖాతరు చేస్తున్నారు. దాంతో దిక్కుతోచని స్థితిలో చైనాపై గత నెలలో 12.5 శాతం అదనపు సుంకాలు విధించారు. కానీ వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుకోవాలన్న అవగాహన కుదిరాక గత నెలలో కొన్ని వస్తువులకు దీన్నుంచి మినహాయింపునిచ్చారు. నవంబర్‌తో ముగియాల్సిన ఆ వెసులుబాటును తాజాగా వచ్చే జనవరి 10 వరకూ పొడిగించారు. అమెరికాతో సంఘర్షణ ముదిరితే జరిగే పర్యవసానాలేమిటో చైనాకు తెలియంది కాదు. అందుకే అది ద్విముఖ వ్యూహం అనుసరిస్తోంది. సుంకాలవల్ల అమెరికాలో కోల్పోయే నష్టాన్ని యూరోప్ దేశాల్లో భర్తీచేసుకుంటోంది. అలాగే తమవల్ల నష్టపోయే దేశాల్లో పరిశ్రమలు స్థాపిస్తామని, పెట్టుబడులు పెడతామని ప్రతిపాదిస్తోంది. ఆ దేశాల్లో భారీయెత్తున ఉద్యోగావకాశాలొస్తాయని ఊరిస్తోంది. ఈ వంకనే ప్రపంచాన్ని మభ్యపెట్టి నిలువు దోపిడీచేసిన చరిత్రగల అమెరికా, యూరోప్ దేశాలు వీటిని అంత తేలిగ్గాఅంగీకరిస్తాయా? ఈ విషయమై చైనాతో ఈయూ వచ్చేనెలలో చర్చించబోతోంది. కానీ ఫలితం ఉంటుందన్న ఆశ మాత్రం లేదు. అమెరికా--చైనా ఘర్షణలు ముదిరితే బాగుండు నని అవి కోరుకుంటున్నాయి. ఆ మాటెలా వున్నా ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దరూ చైనాలోనవంబర్‌లో జరిగే ఆసియా పసిఫిక్ ఎకనామిక్ ఫోరం, డిసెంబర్‌లో అమెరికాలో జరిగే జీ20 శిఖరాగ్ర సదస్సుల సందర్భంగా కలుసుకోబోతున్నారు. అప్పటికల్లా వాణిజ్య సమస్య ఉపశమించాలని రెండు దేశాలకూ కోరికైతే ఉంది. కానీ పరస్పర విరుద్ధ శక్తుల మధ్య అదంత సులభం కాదని చరిత్ర చెబుతోంది.

# జనగామ చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. భూమి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భావితరాలకు ఆమె జీవితం మార్గదర్శకమని తెలిపారు.

అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, కుమ్మరి సంఘం అధ్యక్షులు ఎద్నూరి బుచ్చయ్య, అభినాష్, ఇతర కుల సంఘ సభ్యులు, జిల్లా అధికారులు, ఐడిఒసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒకనాడు తిట్టిన నాయకుడి పక్కనే నేడు కూర్చుంటారా?

- బీఆర్ఎస్ నేతలకు ఆత్మవిమర్శ లేదా?
- ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్‌పై విమర్శలెందుకు?
- రైతులకు నీళ్లు వస్తే ఎందుకంత కడుపుమంట..?
- కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయి విమర్శలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 మీ వార్త :**




వనపర్తి టౌన్ న్యూస్ : ఒకనాడు తీవ్రంగా విమర్శించిన నాయకుడినే నేడు పక్కన కూర్చోబెట్టుకుని రాజకీయాలు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలకు కనీసం ఆత్మవిమర్శ కూడా లేకుండా పోయిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాజకీయ అవసరాల కోసం నిన్నటి మాటలను నేడు మరిచిపోయి ప్రజల ముందుకు రావడం ఏ విధమైన రాజకీయమని ప్రశ్నించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వాల్యానాయక్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**ఆరోపణలు చేస్తే ఆధారాలతో మాట్లాడాలి...**

మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ... మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిపై గతంలో వచ్చిన భూవ్యవహారాలు, దందాలు, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని తీవ్రంగా విమర్శించిన నాయకులే ఇప్పుడు ఆయన పక్కన కూర్చొని మాట్లాడుతున్నారని, గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మాట మార్చడం ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు భయపడితే కాంగ్రెస్ నాయకులు భయపడరు అని మధుసూదన్ గౌడ్ అన్నారు. వ్యక్తిగత ఆరోపణలు, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని పేర్కొన్నారు. సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు. గౌడ సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అంశాన్ని ప్రస్తావించిన మధుసూదన్ గౌడ్. కులవృత్తిని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. నందిమల్ల అశోక్ చేసినట్లు పేర్కొన్న వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తులు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చి, అవసరమైతే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రజలు తిరస్కరించినా తీరు మారలేదా...?**

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వాల్యానాయక్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ నాయకుల రాజకీయ వ్యవహారశైలి, గత ప్రభుత్వ కాలంలో జరిగిన పరిణామాలు తెలుసునని అన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల తీర్పుగా పేర్కొంటూ, ఇప్పుడు మళ్లీ అదే తరహా రాజకీయ విమర్శలకు దిగడం సరికాదని అన్నారు.

**కేఎల్ఐతో రైతులకు సాగునీరు...కాంగ్రెస్ పాత్ర...**

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో కేఎల్ఐ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించే ప్రక్రియకు ఊతం లభించిందని వాల్యానాయక్ పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో కాలువల పరిస్థితి సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో మరమ్మతులు చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి గతంలో కాంట్రాక్టర్‌గా ఉన్న సమయంలో కాలువల మరమ్మతులు చేపట్టి రైతాంగానికి సహకరించారని వాల్యానాయక్ తెలిపారు.

**రైతులకు నీళ్లు వస్తే ఎందుకంత వ్యతిరేకత?**

వర్షాభావ పరిస్థితులు, అనావృష్టి నేపథ్యంలో రైతాంగాన్ని ఆరుతడి పంటల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వాల్యానాయక్ అన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి సాగునీటి అంశంపై చర్చించడం అభినందించాల్సిన విషయమని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతించాల్సింది పోయి రాజకీయ విమర్శలకు దిగడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రైతుల సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన సమయంలో వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలకు పరిమితం కావడం సరికాదన్నారు.

**భూ వ్యవహారాలపై సమాధానం చెప్పాలి...**

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హయాంలో భూవ్యవహారాలు, దౌర్జన్యాలు, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పేదల భూములకు సంబంధించిన ఆరోపణలపై స్పష్టమైన సమాధానం చెప్పిన తర్వాతే ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేయాలని డిమాండ్ చేశారు.

అయితే సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ ఆరోపణలపై సంబంధిత బీఆర్ఎస్ నేతల స్పందన తెలియాల్సి ఉంది.

**అభివృద్ధి, రైతు సంక్షేమంపైనే చర్చ జరగాలి...**

రాజకీయ విమర్శలు వ్యక్తిగత దూషణల స్థాయికి వెళ్లకుండా ప్రజా సమస్యలు, అభివృద్ధి, రైతాంగ సంక్షేమం వంటి అంశాలపై చర్చ జరగాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బి.కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, జనార్ధన్ సాగర్, కౌన్సిలర్లు పితంబర్, ధనలక్ష్మి, విజయలక్ష్మి, మహేశ్వరి, మండల అధ్యక్షుడు నక్క రవికిరణ్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

- ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం
- భూమి... ఆత్మగౌరవం...సామాజిక న్యాయం కోసం ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం
- వీరనారి ఐలమ్మకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘన నివాళి





**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 మీ వార్త :** వనపర్తి జిల్లా న్యూస్ : అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. భూమి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నాటి అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వనపర్తి బస్టాండ్ సమీపంలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యానికి ప్రతీక...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం సమాజంలో చైతన్యాన్ని నింపిందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించడంలో, ఆత్మగౌరవం కోసం నిలబడటంలో ఆమె చూపిన తెగువ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని.. అన్యాయాన్ని ఎదిరించిన ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అణచివేతను ఎదుర్కొంటూ తన హక్కుల కోసం పోరాడిన ఆమె జీవితం తెలంగాణ ప్రజలకు గొప్ప సందేశాన్ని అందించిందన్నారు.

**మహిళా శక్తికి, బహుజన చైతన్యానికి ప్రతీక...**

మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా ముందుకు రావడానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిగా నిలిచిందని మేఘారెడ్డి అన్నారు. మహిళా శక్తికి, బహుజన చైతన్యానికి, సామాజిక న్యాయ పోరాటానికి ఆమె ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఐలమ్మ పోరాటం ఒక చరిత్ర. ఆమె స్ఫూర్తి ఒక మార్గదర్శకం" అని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం పనిచేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు జీజే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

## చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళ్ళర్పించిన మహేష్ కుమార్ గౌడ్

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



నగరంలోని వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్‌లో గల చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 మీ వార్త :**



వనపర్తి టౌన్ న్యూస్ : తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం, ప్రదర్శించిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్‌కుమార్‌తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... రజాకార్లు, భూస్వాముల దౌర్జన్యాలను ఎదురించి అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఎన్నో కష్టనష్టాలు, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఆమె వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటం మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. ఆమె త్యాగాలు, సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఏఓ భానుప్రకాశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, పలువురు కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు...

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు విజయవంతం చేసిన అధికారులకు పరమేశ్వర్ రెడ్డి అభినందనలు





**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) అధికారులు, సిబ్బందికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌చార్జ్ రఘు ప్రసాద్‌ను పరమేశ్వర్ రెడ్డి కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా పూర్తయ్యేందుకు అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రామంతాపూర్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు సందీప్, ఆగం రెడ్డి, రఫిక్, కొంపల్లి బాల్ రాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముల్కలపల్లి రాజేష్ ముదిరాజ్, కాప్రా సాయి గౌడ్, గంగపుత్ర విజయ్ భాస్కర్, షాగా శ్రీధర్, బలరామ్, మంచాల రఘు, భాస్కర్, అనూప్ చారి, కిరణ్, మనీ, నాగయ్య, జేమ్స్, గాంధీ, శ్రీనివాస్ గౌడ్, గట్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భూమి, భుక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి ఆదర్శనీయం: బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):**





భూమి, భుక్తి కోసం పోరాడిన వీరవనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఉప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక రజక సంఘం నాయకులు శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉద్యమకారుడు, టీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి నేర్ధం భాస్కర్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప వీరవనిత అని కొనియాడారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో హక్కుల కోసం, న్యాయం కోసం పోరాడే ప్రతి ఒక్కరూ సాకలి ఐలమ్మ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఐలమ్మ అభిమానులు, ప్రజలు పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు.

## అక్రమ గ్యాస్ రీఫిలింగ్ గోదాములపై పోలీసుల దాడులు..

**- 296 సిలిండర్లు పట్టివేత.**

**మనోహరాబాద్ సెప్టెంబర్ 26 మన మీ వార్త ప్రతినిధి.**



మండల పరిధిలోని కాళ్లకల్ గ్రామ శివారులో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్న గోదాంపై సివిల్ సప్లై అధికారులు, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా అక్రమ గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి. కాళ్లకల్ గ్రామ శివారులోని ఓ గోదాంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అధికారులు, పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. తనిఖీల్లో మొత్తం 296 గ్యాస్ సిలిండర్లు పట్టుబడినట్లు అధికారులు తెలిపారు.

**దాడుల్లో పట్టుబడ్డ సిలిండర్లు**

**296 అక్రమ రీఫిల్లింగ్ వ్యవహారంపై తనిఖీలు**

జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సిములు, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగినట్లు సమాచారం. గోదాంలో సిలిండర్లను అక్రమంగా రీఫిల్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. గ్యాస్ సిలిండర్లను అనాధికారికంగా రీఫిల్లింగ్ చేయడం, నిల్వ చేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉండటంతో అధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. పట్టుబడ్డ సిలిండర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

-ఈ అక్రమ రీఫిల్లింగ్ వెనుక ఎవరు ఉన్నారు?.

-గోదాం నిర్వహణకు అనుమతులు ఉన్నాయా?.

సిలిండర్లు ఎక్కడి నుంచి తీసుకొచ్చారు?.

ఎక్కడికి సరఫరా చేస్తున్నారన్న అంశాలపై అధికారులు, పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు అధికారిక ప్రకటన అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ మొబైల్ నెంబర్ ఇదే

**మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



వరంగల్ : ప్రయాణికులకు మరింత మెరుగైన సమాచారాన్ని అందించడానికి వరంగల్ బస్ స్టాండ్ లో 9959226057 మొబైల్ నెంబర్ అందుబాటులో ఉన్నట్లు హన్మకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. ప్రయాణికులకు బస్సు సమయాలను,రూట్ వివరాలను తెలుసుకొనడానికి ఈ మొబైల్ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. వరంగల్ బస్టాండ్ నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల వివరాలతో పాటు, సిటీ బస్సుల సమాచారం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సిటీలో వరంగల్, హనుమకొండ, కాజీపేటలకు రూట్ నెంబర్ 1, 1బి, 3, 11 నంబర్ బస్సులు ఉదయం 5:30 నుండి రాత్రి 8:30 వరకు ప్రతి 5 నిమిషాలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకుని ఆర్టీసీని మరింతగా ఆదరిస్తూ సులభతరమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కొనసాగించాలని డీఎం ధరంసింగ్ కోరారు.

## ముదిరాజ్ సంఘం డైరెక్టర్ ను సన్మానించిన యేముల పుష్పలత

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 26**



హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి ముదిరాజ్ సంఘంలో జరిగిన ఎన్నికలలో గంట శ్రీనాథ్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించిన హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ఏఎంసీ డైరెక్టర్ పానుగంటి కిరణ్ రెడ్డి, బీసీ సెల్ అసెంబ్లీ చైర్మన్ కుర్ర శ్రీనివాస్ గౌడ్, జూపాక సమ్మక్క సారలమ్మ చైర్మన్ దాసరి సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్ల రత్నాకర్ రెడ్డి, గంట కొమురయ్య గార్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనాథ శవానికి ఆపన్నహస్తం

**- పోలీసుల సమక్షంలో మున్సిపల్ సిబ్బందితో అంత్యక్రియలు**

**- మానవత్వం చాటిన 22వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 మీ వార్త :**





వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి అనాథ శవానికి మానవీయతతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి బంధువులు, కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో మున్సిపల్ అధికారులు, పోలీసులు ముందుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట వెనుక ఉన్న హిందూ స్మశాన వాటికలో శనివారం పోలీసుల సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి. వనపర్తి మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ, మెకానిక్ శ్రీను దగ్గరుండి మున్సిపల్ కార్మికులతో అంత్యక్రియల ఏర్పాట్లు చేయించారు. అనంతరం మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**బంధువులు లేకపోయినా... మనుషులుగా అండగా...**

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి చివరి దశలో అండగా నిలిచేందుకు ఎవరూ లేకపోవడంతో స్థానిక అధికారులు, మున్సిపల్ సిబ్బంది బాధ్యత తీసుకున్నారు. మనిషి ఎవరైనా, ఏ ప్రాంతానికి చెందినవారైనా చివరి ప్రయాణం గౌరవప్రదంగా సాగాలన్న మానవీయ భావనతో అంత్యక్రియలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసుల సమక్షంలో అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం మున్సిపల్ కార్మికులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**చివరి ప్రయాణంలోనైనా గౌరవం...**

జీవితంలో చివరి క్షణాల్లో మనిషికి తోడు నిలిచే వారు లేకపోయినా. చివరి ప్రయాణంలో గౌరవం దక్కేలా చూడటం సమాజం బాధ్యతను గుర్తుచేస్తోంది. అనాథగా మిగిలిపోయిన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా మున్సిపల్ సిబ్బంది, కానిస్టేబుల్ రైటర్ నాగరాజు, మానవత్వాన్ని చాటారని స్థానికులు పేర్కొన్నారు...

## వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**చిలుకా నగర్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):** ఉమ్మడి చిల్కానగర్ డివిజన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్ రజక సంఘం ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె ధైర్యంగా పోరాడారని, ఆమె స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయ పోరాటానికి చాకలి ఐలమ్మ జీవితం గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొక్కొండ జగన్, ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, బాలకృష్ణ గౌడ్, సత్య రాజ్ గౌడ్, మాస శేఖర్, కొంపల్లి రవీందర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, ఉప్పల్ నాయకులు నిరంజన్, కలదిగే శేఖర్, నర్సింగ్, రామ్ రెడ్డి, రజక సంఘం నాయకులు కోలూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పనులకు నిధులుకేటాయించండి:







**- ఎంఎంసీ కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులను త్వరితగతిన చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం పలువురు కాలనీవాసులతో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్‌లో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనుల వివరాలను కమిషనర్‌కు వివరించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ఆమోదించిన పనుల వివరాలను కూడా అందజేసి, వాటికి అవసరమైన నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు.

**---చేపట్టాల్సిన ప్రధాన అభివృద్ధి పనులు**

శ్రీ సాయి కాలనీ, శేష సాయి నగర్, అమృత కాలనీ, మల్లికార్జున నగర్, ఉప్పల్ హిల్స్, ఓల్డ్ విలేజ్, లక్ష్మారెడ్డి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఉప్పల్ శ్రీశ్రీనగర్‌లోని ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్‌లో లిఫ్ట్, ఫ్లోరింగ్, ఎలివేషన్ తదితర మిగిలిన పనులతో పాటు సీనియర్ సిటిజన్ భవనం, గాంధీనగర్‌లోని నవోదయ యువజన సంఘం భవనంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. చిల్కానగర్ క్రిస్టియన్ స్మశానవాటిక, కురుమ సంఘం స్మశానవాటిక, ముదిరాజ్ స్మశానవాటిక, రెడ్డి స్మశానవాటికలను అభివృద్ధి చేయాలని కోరారు. ఉప్పల్--శ్రీశ్రీనగర్ ప్రధాన రహదారిపై సెంట్రల్ మీడియన్ నిర్మాణంతో పాటు ఎస్ఎన్ కాలనీలో స్టోర్మ్ వాటర్ నెట్‌వర్క్, సీసీ రోడ్లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రామంతపూర్ గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, శాంతినగర్‌లో స్టోర్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు సందీప్, ఆగం రెడ్డి, రఫిక్, కొంపల్లి బాల్‌రాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముల్కలపల్లి రాజేష్ ముదిరాజ్, కాప్రా సాయిగౌడ్, గంగపుత్ర విజయ్ భాస్కర్, షాగా శ్రీధర్, బల్రామ్, మంచాల రఘు, భాస్కర్, అనూప్ చారి, కిరణ్, మనీ, నాగయ్య, జేమ్స్, గాంధీ, శ్రీనివాస్ గౌడ్, గట్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిచెట్టు వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు

**--శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి**



**చిలుకానగర్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు వద్ద డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి మండపం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గణనాథుడి శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన నివాళులు

రామంతాపూర్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):





చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామంతాపూర్ డివిజన్‌లోని దోభీఘాట్ (రజక సంఘం) వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనితగా ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రధాన సలహాదారు కృష్ణ, అధ్యక్షుడు దానయ్య, జనరల్ సెక్రటరీ జిత్తు, గౌరవ అధ్యక్షుడు రవి, ప్రసాద్, భీమేష్, విజయ్, సత్యనారాయణ, చిన్న రాజేష్, శంకర్, బిక్షపతి, బాలరాజు, అరుణసాయి తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంథం నాగేశ్వరరావు, సురం శంకర్, చాంద్ పాషా, మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, ఆలే రమేష్, జేసీబీ రాజు, మద్దూరి శ్రీనివాస్, చేగురి శ్రీను తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు.

## గజముక అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం.....

కాప్రా, సెప్టెంబర్ 26: (వార్త ప్రతినిధి)





కాప్రా మండల ఆఫీస్ ఎదురుగా ప్రతిష్ఠించిన గజముఖ అసోసియేషన్ మండపం ఆధ్వర్యంలో గణనాథుడికి పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు కాప్రా మండల ఎమ్మార్వో ఎం.డీ మతిన్ . ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ఇలాంటి భక్తి మార్గాన నడవాలని ప్రతి సంవత్సరం గణనాధుని ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ , మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎం.కే బద్రుద్దీన్ , వడ్లకొండ కృష్ణగౌడ్ , బండారి బాబు , సి.హెచ్ రవిశంకర్ , ఎర్ర ప్రసాద్ గౌడ్ , గజముఖ టీం నెంబర్స్ , చుక్క ఉదయ్ కుమార్, బి సాయి కుమార్, అరుణ్ కుమార్, అనిల్ కుమార్, గౌతమ్ గౌడ్, సన్నీ, కిరణ్, ప్రశాంత్, శేఖర్, లక్కీ, బన్నీ, రామ్ చరణ్ గౌడ్, సాయి, నికిలేష్, అఖిల్, విగ్నేష్, మణికంఠ, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.....

## న్యాల్కల్ కెనాల్ లో పడి ఒకరి మృతి

- ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరు మృతి చెందిన ఘటన న్యాల్కల్ కాలువ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.
- స్నానానికి దిగి...

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



న్యాల్కల్ గ్రామానికి చెందిన భక్తుల దశరథ్ శుక్రవారం ఉదయం స్నానం చేయడం కోసం న్యాల్కల్ కాలువలోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మోపాల్ పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని రంగంలోకి దించారు. నిజామాబాద్ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం దశరథ్ మృతదేహాన్ని కెనాల్ నుండి వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ కు తరలించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో జిల్లా ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో రూరల్ ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ విక్రమ్, ఎన్డీఆర్ఎఫ్ టీమ్ క్యాప్టెన్/లీడింగ్ ఫైర్ ఫైటర్ యేసు రత్నం, ఫైర్ ఫైటర్ (టెక్నికల్ ఎక్స్-ఆర్మీ) సాయిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ టీమ్ సభ్యులు జయంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలే స్ఫూర్తి

## తాండూర్‌లో ఘనంగా 131వ జయంతి వేడుకలు

**తాండూర్:** తాండూర్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఐబీ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తన ధైర్యసాహసాలతో అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రజకుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తాండూర్ అధ్యక్షులు తాండూర్ నరేష్, ఉపాధ్యక్షులు చంద్రగిరి విఘ్నేష్, బెల్లంపల్లి నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సాంబయ్య, తాదూర్ మల్లేష్, లచ్చయ్య, సతీష్, బకయ్య, దాగం రాజారాం తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ శ్మశానవాటికలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఎంఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

చిలుకానగర్, సెప్టెంబర్ 26 ( మన మీ వార్త):





చిల్కానగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశానవాటికలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎంసీ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డిని ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ సన్మానించి అభినందించారు. అనంతరం చిల్కానగర్ డివిజన్‌లోని క్రైస్తవ శ్మశానవాటికలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్మశానవాటికలో అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపల్లి బాల్‌రాజ్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆగం రెడ్డి, రామంతాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రఫీక్, చిల్కానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు శ్రీకాంత్ యాదవ్, బలరాం, లోకయ్య, కిరణ్, చిల్కానగర్ క్రైస్తవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మారపాక నాగయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లోని పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్, సెప్టెంబర్ 26: (వార్త ప్రతినిధి)



జవహర్‌నగర్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను రెగ్యులరైజ్ చేసి, వారికి పూర్తి హక్కులు కల్పించాలని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు.

స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ ప్రాంతంలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూములు, ఇళ్ల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని అక్కడే నివాసముంటున్న ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వజ్రేష్ యాదవ్ కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రంపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. "ఏళ్ల తరబడి జవహర్‌నగర్‌లో నివాసముంటున్న ప్రజలకు ఇళ్లపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాం. ప్రజల న్యాయమైన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బల్లి శ్రీనివాస్, బింగి సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, మాట్ల వినయ్ కుమార్, యాదగిరి యాదవ్, ఎర్రగుంట్ల వెంకటేష్, వీర్ల బుజ్జి, నాయకం భాస్కర్, నర్ర మహేష్, బబ్లూ ముదిరాజ్, గజ్వేల్ శంకర్, మాధవరెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మాజీ మేయర్ శాంతి,కోటేశ్ గౌడ్

జవహర్‌నగర్, సెప్టెంబర్ 26:(వార్త ప్రతినిధి)





జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, చాకలి ఐలమ్మ కాలనీ ధోబీఘాట్ వద్ద వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాటస్ఫూర్తి ఎనలేనివని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆమె పోరాటపటిమను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్ల వినయ్ కుమార్, నాయకం భాస్కర్, అశోక్ గుప్తా, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, పెద్ది మురళి, మూల సోమయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, పోలాస సాయికుమార్, పోలాస కిరణ్ కుమార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, వివిధ సంఘాల కుల సంఘం ల నాయకులు, స్థానిక రాజకీయ నేతలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ డి. సునీత రెడ్డి పూలమాల వేసి నివాళులు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 మీ వార్త





**వనపర్తి టౌన్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపీఎస్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ... అణగారిన వర్గాల హక్కుల కోసం, రైతాంగ హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. అన్యాయం, అణచివేతకు ఎదురొడ్డి ధైర్యంగా పోరాడిన వీరనారిగా ఐలమ్మ నిలిచిపోయారని అన్నారు. భూమిపై హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. కష్టాలను ఎదుర్కొంటూ హక్కుల సాధన కోసం ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను, ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి, ఏవో సునంద, ఎస్బీ సీఐ నరేష్, ఆర్ఐ అడ్మిన్ అప్పలనాయుడు, ఆర్ఎస్ఐ వినోద్ మగ్దంబరి, ఆఫీస్ సూపరింటెండెంట్లు ఇంతియాజ్, శంకర్ లాల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం న్యూ శాయంపేటలోని ఆ మహనీయురాలి విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, +ఔవీజ కమిషనర్ టి. వెంకన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రజక సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పీఆర్ టీయూ నూతన కార్యవర్గం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్ టీయూ జిల్లా నూతన కార్యవర్గం టీపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పిఆర్టీయూ నూతన జిల్లా అధ్యక్షులు అంబెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్ లు మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.. అనంతరం వారు మహేష్ కుమార్ గౌడ్ తో పలు సమస్యలను విన్నవించారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యను అమలుపరిచేందుకు గత సంవత్సరం 105 పాఠశాలకు అనుమతినిచ్చిందని, అలాగే ఈ సంవత్సరం జిల్లాలోని 112 పాఠశాలల కు అనుమతినిచ్చిందనీ ఆ పాఠశాలలకు కావలసిన ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను నియమించకపోవడం వలన ఆ పాఠశాలలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఆయాలను ఇన్స్ట్రక్టర్లను త్వరగా నియమించవలసిందిగా కోరారు. అదేవిధంగా గత సంవత్సరం నియమించబడిన ఇన్స్ట్రక్టర్లకు, ఆయాలకు వేతనాలు అందకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని కూడా పరిష్కరించాల్సిందిగా కోరారు. గత సంవత్సరం 10 పాఠశాలల్లోని స్కావెంజర్లకు సుమారు నాలుగు నెలల శాలరీస్ ఇవ్వకపోవడం వలన వారందరూ కూడా ఆందోళన చెందుతున్నారని



శాలరీస్ ని త్వరగా జమ చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్ సీ, సీపీఎస్ రద్దు డీఏల గురించి ముఖ్యమంత్రితో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శిలు పెంట జలంధర్, వెంకటేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ పటేల్, కృష్ణారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి కిషన్, నిజామాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఆర్మూర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, పిఆర్ టియు మండల బాధ్యులు దయాకర్, కిషోర్, సుంకరి నరేష్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజేందర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

- MA&UD ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ సాయపు రెడ్డి
- నగరంలోని వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై క్షేత్రస్థాయి పరిశీలన
- కమిషనర్ వెంకన్నతో కలిసి అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (హీూడఖణ) ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ సాయపు రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగర పర్యటనలో భాగంగా ఆయన GWMC, KUDA ఆధ్వర్యంలో కొనసాగుతున్న, ప్రతిపాదిత వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హనుమకొండ పరిధిలోని కాజీపేట కూడలిలో ప్రతిపాదించిన జంక్షన్ అభివృద్ధి ప్రాంతాన్ని సందర్శించి, చేపట్టనున్న పనుల ప్రణాళిక, మౌలిక వసతులు, ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో అభివృద్ధి చేయనున్న ఇతర జంక్షన్ల ప్రతిపాదనలను కూడా పరిశీలించారు. చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనులతో పాటు +ఔవీజ ప్రధాన



కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ పనుల పురోగతిని, వరంగల్ బస్‌స్టేషన్ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. దఅదేవిధంగా ఖిలా వరంగల్ మోటు అభివృద్ధి పనులు, స్తంభంపల్లి ప్రాంతంలో కొనసాగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్ పనులు, ఉర్సుగుట్ట చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి, న్యూ పనులను పరిశీలించారు. ప్రతి ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష క్షేత్రస్థాయి పర్యటన అనంతరం GWMC కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ టి. వెంకన్నతో కలిసి ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ సాయపు రెడ్డి నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల



పురోగతిని సమీక్షించారు. అలాగే చేపట్టబోయే, ప్రతిపాదించిన ప్రాజెక్టుల ప్రణాళిక, పనుల ప్రస్తుత దశ, అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, కాలపరిమితి తదితర అంశాలపై అధికారులతో కూలంకషంగా చర్చించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ పనులకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సాయపు రెడ్డి సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన పనుల్లో జాప్యానికి తావులేకుండా నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.

+ఔవీజ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఖఖణూ పీఓ అజిత్ రెడ్డి, ఈఈలు రవి కుమార్, సంజయ్ కుమార్, డీఈలు, ఏఈలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు, సెంట్రల్ మీడియన్లలో పచ్చదనం మరింత విస్తరించాలి

- నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదు
- మిస్ట్ బస్ స్టాప్ ల నిర్వహణ పరిశీలన
- జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పార్కులు, సెంట్రల్ మీడియన్లలో పచ్చదనం మరింత విస్తరించాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో హార్టికల్చర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పార్కులు, సెంట్రల్ మీడియన్లు, గ్రీనరీ అభివృద్ధి పనులను శనివారం కమిషనర్ హార్టికల్చర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాజీపేట--సోమిడి సెంట్రల్ మీడియన్, ఎక్సైజ్ కాలనీలోని కనకదుర్గ పార్క్, పబ్లిక్ గార్డెన్, ప్రాంతాల్లో పచ్చదనం, సుందరీకరణ, మొక్కల సంరక్షణ, నిర్వహణ తీరును పరిశీలించారు. అదేవిధంగా వరంగల్ కోట చెరువు బండ్ వద్ద చేపట్టిన ప్లాంటేషన్ పనులను, లేబర్ కాలనీలోని టీఆర్టీ పార్కులో నూతనంగా చేపట్టిన గ్రీనరీ, సుందరీకరణ పనులను పరిశీలించారు. పార్కులు, మీడియన్లలో నాటిన మొక్కలను నాణ్యతతో సంరక్షిస్తూ,



నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. మొక్కల పెరుగుదలకు అవసరమైన నీటి సరఫరా, నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపులకు సంబంధించి అవసరమైన వివరాలను పరిశీలించి, పనుల నాణ్యతకు అనుగుణంగానే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

నగర సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చేస్తున్న ప్రతి గ్రీన్ స్పేస్ ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని



కమిషనర్ సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ హన్మకొండ పబ్లిక్ గార్డెన్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన మిస్ట్ బస్ స్టాప్ లను పరిశీలించారు. వేసవి తాపం నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా మిస్ట్ బస్ స్టేషన్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చాకలి ఐలమ్మ జయంతి కు సంబంధించిన ఏర్పాట్లను కూడా కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అధికారి ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన కుప్లా ఎన్నికలు

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలు కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో ఈరోజు ఖఖూూ (ఖుఎఖఅఖు ఖఅఅజవతీంఅఎ్రఖుతీ-ఉఅఎవ ూవఎ్బతీవతీం-ూంంశీఎఱఖఅశీఅ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఓ. మోహన్, డాక్టర్ బి. సుధీర్ సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. ఎన్నికల ప్రెసైడింగ్ ఆఫీసర్లు మరియు రిటర్నింగ్ ఆఫీసర్లుగా డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్, డాక్టర్ చంద్రశేఖర్ మరియు బి. రాజు నాయక్ వ్యవహరించారు. నూతన కార్యవర్గం- వర్కింగ్ ప్రెసిడెంట్: డాక్టర్ వాణీ దేవి, అధ్యక్షుడు: డాక్టర్ కె. రాజేందర్ ప్రధాన కార్యదర్శి: డాక్టర్ నాగేశ్వర్ రావు, ట్రెజరర్: డాక్టర్ టి. మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ: డాక్టర్ పి. మహేందర్ ఉమెన్ కన్వీనర్: డాక్టర్ భాగ్యమ్మగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం గారిని, యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. మనోహర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపాల్ నూతన ప్యానల్‌కు అభినందనలు తెలియజేశారు. పార్ట్‌టైమ్ అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేసినందుకు రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, ప్రెసైడింగ్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లను అభినందించారు. ఐక్యమత్యంగా పార్ట్ టైం ఎన్నికలు నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ పార్ట్ టైం అధ్యాపకులు యూనివర్సిటీ కూడా తోడ్పడాలని రిజిస్టర్ గారు పిలుపునిచ్చారు.



# ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి రాష్ట్రస్థాయి గుర్తింపు

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుకు ఘన సత్కారం




మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామం వేదికగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల శిల్పకళా వైభవం రామప్ప దేవాలయం, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు--వేలాడే వంతెన, తెలంగాణ నయాగరాగా ప్రసిద్ధి చెందిన బొగత జలపాతం, ప్రకృతి వనమూలికల నడుమ దట్టమైన గుట్టపై వెలసిన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో ప్రతిభ కనబరుస్తున్న అధికారుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణతో ములుగు జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి అందిస్తున్న సలహాలు, సూచనలు, ఆదేశాలు జిల్లా పర్యాటక ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ గౌరవం జిల్లా అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షించేలా నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

## జనగామ చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో





జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. భూమి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భావితరాలకు ఆమె జీవితం మార్గదర్శకమని తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, కుమ్మరి సంఘం అధ్యక్షులు ఎద్నూరి బుచ్చయ్య, అభినాష్, ఇతర కుల సంఘ సభ్యులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లబండి పైన వినాయకుని నిమజ్జనం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (26):

చాకరిమెట్ల స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానము లో గణపతి నిమజ్జనోస్తవము సందర్భంగా లడ్డు వేలం పాట నిర్వహించగా అభిరామ్ బిన్ని రైస్ మిల్ నర్సాపూర్



గ్రామము చెర్విరాల శ్రీనివాస్ గుప్తా మహేశ్వరి దంపతులు రూ. 1,16,116/- లకు పాట పాడి లడ్డు కైవసం చేసుకున్నారు. వేలము పాటలో వచ్చిన ఆదాయము అన్నపసాదముకు బియ్యము కొనుగోలు చేసి దేవస్థానముకు ఇవ్వాలని దేవస్థానము ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ బి. ఆంజనేయ శర్మ గారు దాతకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానము అర్చకులు , నర్సాపూర్ అయ్యప్ప మారుతి క్లాత్ స్టోర్ (గణపతి విగ్రహ దాత), పాత్లోత్ హార్సింగ్ భక్తులు దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ నియమితులయ్యారు. నగరంలోని శివాజినగర్ కు చెందిన ఎడ్ల బాలకృష్ణ మొన్నటి వరకు నిజామాబాద్ అర్బన్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పని చేశారు. గతంలో నిజామాబాద్ బీజేపీ పట్టణ కార్యదర్శిగా రెండుసార్లు పని చేశారు. నిజామాబాద్ నగరంలోని ఖిల్లా మండలం కార్యదర్శిగానూ పని చేశారు. తనను ఉపాధ్యక్షునిగా నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోతుల పురుషోత్తంకు ధన్యవాదాలు తెలిపారు.


**.బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గం నియామకం**

నిజామాబాద్ జిల్లా దళిత మోర్చా కార్యవర్గాన్ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధికి చెందిన ఎస్సీ మోర్చా నాయకులకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పోగుల సాయికృష్ణ, మురళికృష్ణ, బొల్లం అరుణ్, దాయ ప్రవీణ్, ఎడ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గుంజాల నాగభూషణ్, పులి యుగంధర్, కార్యదర్శులుగా బుడ్డ సృజన్, గొల్లపల్లి శ్రీనివాస్, అఖిలేష్ కుమార్, రాహుల్, గజ్జల శంకర్ ను నియమించారు. కోశాధికారిగా పవార్ సాయినాథ్, కార్యవర్గ సభ్యులుగా సిరికెల సతీష్, బి.సంతోష్, పల్లె మధుకర్, మల్లెపూల రాజు, సందిటి సాయిలు, అంగరి రాజలింగం, గైని శ్రీనివాస్, బాబురావు, అవినాష్, మిర్యాల శంకర్, బేగరి వినోద్, మహేంధర్ లను నియమించారు. సంబంధిత నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు.

## మంగళ హారతుల నడుమ గంగమ్మ ఒడికి బయలుదేరిన గణనాథుడు



జవహర్ నగర్, సెప్టెంబర్ 26:(వార్త ప్రతినిధి)



ఉమ్మడి జవహర్ నగర్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన గణనాథుడు మంగళ హారతుల నడుమ గంగమ్మ ఒడికి బయలుదేరాడు గాంధీనగర్ కాలనీ గల్లీ క గణేష్ టీమ్, నిమజ్జనం సందర్భంగా కాలనీవాసులు అనునిత్యం స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 13 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన అనంతరం డప్పు వాయిద్యాలు, కోలాహలం నడుమ గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.విఘ్నాలు తొలగించి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కాలనీవాసులు గణనాథుడిని వేడుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో గాంధీనగర్ కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే విఘ్నేశ్వరునికి పూజలు



సెప్టెంబర్ 26 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

మండల పరిధి శెట్టిపల్లి కలాం గ్రామంలో నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం మహిళా సమైక్య భవనం భూమి పూజ సిసి రోడ్డు ప్రారంభోత్సవం స్థానిక సర్పంచ్ పడిగే శేఖర్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని విగ్నేశ్వరుని మొక్కుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం శాంతియుతంగా సమరసపూర్వకంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వెల్దుర్తి మండలంలో రానున్న రోజుల్లో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఆయాములో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పడిగ నరసింహులు మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి మాజీ మెదక్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ ప్రతాపరెడ్డి శంకర్ రెడ్డి మహేందర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి సమగ్ర చర్యలు

**కరీంనగర్** జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ చైర్మన్లు సరిత తిరుపతి యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, బొర్ర జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతుందని తెలిపారు. గొర్రెలకు బీమా చేయించుకోవాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కులవృత్తిని కాపాడుకుంటూనే ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్‌తో గొర్రెల పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా అభివృద్ధి చేయాలని అన్నారు.

# హనుమకొండ గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలి

- విబి జి రామ్ జి ద్వారా అభివృద్ధి పనులను చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో విబి జి రామ్ జి పథకం ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక ( విజిపిపి)పై జిల్లాలోని గ్రామ సర్పంచులు, గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సర్పంచులకు సూచించారు.

శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ (విబి జి రామ్ జి ), వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక ( విజిపిపి)పై జిల్లాలోని గ్రామ సర్పంచులు, గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... కొత్తగా గ్రామాల్లో ప్రారంభం కానున్న విబి జి రామ్ జి పథకానికి సంబంధించి ప్రతి గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయడమే ప్రధాన ఉద్దేశ్యంతో సర్పంచులు, అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, ఈ సంవత్సరం చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేర్చాలన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

వీబి జీ రాం జీ పథకంలో భాగంగా సుమారు 375 పనులను చేపట్టే అవకాశం ఉందన్నారు. ఇందులో గ్రామాల్లో అవసరమైన సాగునీటి కాలువలు, ఓహెచ్ఎస్ఆర్, ఇంకుడు గుంతలు, సైడ్ డ్రైన్స్, వీవో భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ ఇతరత్రా నిర్మాణ పనులు, తాగునీటి పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తదితర అవసరమున్న పనులను గ్రామానికి ప్రయోజనం చేకూరే విధంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న సాగునీటి కాలువల పనులను కూడా ప్రణాళికలో చేర్చాలన్నారు. గ్రామాల్లో మురుగునీరు, వ్యర్థ జలాలను సురక్షితంగా భూమిలో ఇంకింప చేయడానికి ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా డ్రెయిన్స్, సోక్‌పిట్లకు ఇప్పటికే అనేక చోట్ల అనుమతులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఇందులో కొన్ని ప్రాంతాల్లో డ్రెయిన్స్, సోక్‌పిట్ల పనులు పూర్తయ్యాయని, . అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అవసరమైన ప్రతి చోట డ్రెయిన్, సోక్‌పిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటికీ అవసరమైన చోట వ్యక్తిగత ఇంకుడు గుంతలు( సోక్ పిట్లు) నిర్మించాలన్నారు. గ్రామాలలో డ్రైనేజీ సమస్యలను గుర్తించి, వాటికి అనుగుణంగా సోక్‌పిట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో ఇంకా అవసరమైన పనులను గ్రామస్థాయి ప్రణాళికలో చేర్చి అన్ని అవసరాలు పూర్తయ్యే విధంగా ప్రాధాన్యత విధానంలో చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ఏయే మౌలిక వసతుల పనులు అవసరమో పూర్తిగా గుర్తించి, ఈ సంవత్సరం చేపట్టాల్సిన పనులతో గ్రామస్థాయి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.

గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో గ్రామసభ తీర్మానం చేసి పంపించాలన్నారు. విబి జీ రామ్ జీ పథకం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి దోహదపడుతుందన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి విబి జీ రామ్ జీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులకు సూచించారు.

సమావేశం అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో రూపొందించిన ఆత్మకూర్ గ్రామంలో ఇళ్లు, పాఠశాలలు, సాగునీటి కాలువలు, తదితర అంశాలతో వివిధ రంగులతో చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి కావలసిన వివిధ అభివృద్ధి పనులను ఏ విధంగా గుర్తించి చేపట్టవచ్చు అనేది అద్భుతంగా చూపించారని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, అడిషనల్ డీఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్ రావు, జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత: కలెక్టర్ భవేష్ మిశ్రా

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులతో వీసీలో మాట్లాడారు.

ఇప్పటికే కందకుర్తి, యంచ వద్ద భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా పనులు ప్రారంభించామని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పుష్కరాలకు గడువు సమీపిస్తున్నందున పనులను తక్షణమే చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని కందకుర్తి పుష్కర క్షేత్రంతో పాటు బాసరకు ఆనుకుని అత్యంత చేరువలో ఉన్న యంచ వద్ద ఎండోమెంట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్?అండ్?బీ తదితర శాఖల ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు వీలుగా శంకుస్థాపనలు పూర్తయ్యాయని తెలిపారు.

**కందకుర్తి వద్ద గోదావరి ప్రవాహం..**



కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పడుతుందని కలెక్టర్? అన్నారు. ఎస్సారెస్పీలో ప్రస్తుతం 46 టీఎంసీల వరకు నీరు నిలువ ఉందని, 20 నుండి 25 టీఎంసీలకు నీటి మట్టం చేరిన మీదట పుష్కర ఘాట్ పనులు చేపట్టేందుకు వీలుంటుందని తెలిపారు. మిగితా పనులను వెంటవెంటనే చేపట్టి, మైల్ స్టోన్ ప్రకారం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు.

కందకుర్తి, యంచతో పాటు జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ తదితర పుష్కర ప్రదేశాల వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీఐపీలు, వీవీఐపీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు .వీడియో కాన్ఫరెన్స్?లో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్వో గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, పంచాయతీరాజ్ పాల్గొన్నారు.

## హనుమకొండ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
## నూతన ఏరియా ఆసుపత్రితో పరకాల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి నాణ్యమైన ప్రభుత్వ వైద్యం

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి పరకాల వంద పడకల ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాలలో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఓపి వైద్య సేవలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి ప్రారంభించారు. ముందుగా గణపతి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులు పాల్గొనగా అనంతరం ఆసుపత్రిలోనే వైద్యులతో ఎమ్మెల్యే స్వయంగా తన ఆరోగ్య పరీక్షలను చేసుకొని ఓపి సేవలను ప్రారంభించారు.ఆసుపత్రిలో ఫార్మసీ, జనరల్ వార్డు, గైనిక్, ఏఎన్సి , ల్యాబోరేటరీ, ఇతర విభాగాలను శాసనసభ్యులు, కలెక్టర్, వైద్యఅధికారులు ప్రారంభించారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన పేషంట్ లకు వైద్యులు వివిధ పరీక్షలను నిర్వహించారు..

అనంతరం నిర్వహించిన సమావేశం లో శాసనసభ్యులు మాట్లాడుతూ... పరకాలలో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా మెరుగైన, నాణ్యమైన వైద్య అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఓపీ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆస్పత్రిలో ఇంకా ఏమైనా వైద్య సదుపాయాలు కావాలంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి తగ్గట్టుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు.

వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.

వైద్య పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా తెలంగాణ లోని ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన వైద్య సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిదన్నారు.

వైద్యులందరి సహకారం తో ఆసుపత్రికి ~ాం కేటగిరి వచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కల్పించిన వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.

వైద్యులు కూడా సమయపాలన పాటించి నిరుపేద రోగులకు అందుబాటులో ఉండాలన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్డీవో డిఎస్ వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఎం ఏ యు డి సెక్రెటరీ/సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి
- హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యుజిడి ప్రాజెక్టుపై సమీక్ష

**మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్న కమిషనర్ వెంకన్న, ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ సాయపు రెడ్డి ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణకు సమర్పించిన ప్రతిపాదనలపై సమగ్ర చర్చ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధిలో అత్యంత కీలకమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, తదుపరి కార్యాచరణను వేగవంతం చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి డాక్టర్ టి.కె. శ్రీదేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరంగల్ నగర యుజిడి ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ క్యాంప్ కార్యాలయం నుంచి కమిషనర్ టి. వెంకన్న, పీూడఖణ ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ సాయపు రెడ్డి, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.





ఈ సందర్భంగా నగరంలో చేపట్టనున్న యు జి డి ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన కార్యాచరణ, టెండర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా ప్రక్రియలను సమన్వయంతో పూర్తి చేసి, టెండర్ల ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణతో నగరంలో మురుగునీటి నిర్వహణ మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు మెరుగైన పట్టణ మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

అదేవిధంగా ఖ+ఙ ప్రాజెక్టుకు అవసరమైన అర్బన్ చాలెంజ్ ఫండ్ నిధుల కోసం సమన్వయంతో సమర్పించిన ప్రతిపాదనలపై కూడా సమావేశంలో సమీక్షించారు. నిధుల సమీకరణకు సంబంధించి తీసుకోవాల్సిన తదుపరి చర్యలు, అవసరమైన ప్రతిపాదనలు, అనుమతుల ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు అమలుకు అవసరమైన అన్ని అంశాలను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసి, నగర ప్రజలకు ప్రయోజనం చేకూరేలా యు జి డి పనులను ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ టి.కె. శ్రీదేవి సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఈఈలు రవికుమార్, సంజయ్ కుమార్, డీఈలు, ఏఈలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

-- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రవి రాథోడ్

**మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో సిరబోయిన విక్రాంత్, తండ్రి శ్రీధర్ గారికి తేది:21-09-2026న డెంగ్యూ పాజిటివ్గా నిర్ధారణ అయిన నేపథ్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ శనివారం బాధితుని నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్ మరియు వైద్య సిబ్బందితో కలిసి బాధితుని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరుగుదలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. అలాగే ఇంటిలో మరియు పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో కూడా దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మరియు సామూహికంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వరం ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు మరియు వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు డెంగ్యూ, మలేరియా మరియు ఇతర సీజనల్ జ్వరాల నివారణలో భాగంగా తమ పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వర బాధితులను గుర్తించి, అవసరమైన పరీక్షలు మరియు చికిత్స అందించాలని ఆదేశించారు.

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో మరియు చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిష్ట్రబ డా. బి. రవి రాథోడ్ సూచించారు.





ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, వైద్య సిబ్బంది మరియు ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షణికావేశం.. జీవితానికి ముగింపు వద్దు

- చిన్న సమస్యలకే ఆత్మహత్యలు.. యువతలో పెరుగుతున్న ఆందోళన

**కాసిపేట, సెప్టెంబర్ 26:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

చిన్న సమస్యలు, కుటుంబ కలహాలు, అపార్థాలు, మనస్తాపాలతో కొందరు యువతీ యువకులు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమస్య ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడి పరిష్కారం వెతకాల్సిన వారు ఆవేశంలో తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయి. ఇటీవల కాసిపేట మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధి దొడ్డిగూడలో 23 ఏళ్ల వివాహిత రాయిసిడం సంధ్య మృతి ఘటన కూడా ఇదే నేపథ్యంలో చర్చకు వచ్చింది. వినాయక నిమజ్జనం సందర్భంగా తన భర్త మరో మహిళతో నృత్యం చేయడాన్ని చూసి మనస్తాపానికి గురైన ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు సమాచారం. చిన్న అపార్థం, క్షణికావేశం చివరకు ఒక నిండు జీవితాన్ని బలిగొనడం విషాదకరమని పలువురు పేర్కొన్నారు.

**అవగాహనతోనే నివారణ**

యువతలో భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సమస్యలను కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవడం, తీవ్రమైన మనస్తాపం ఉన్నప్పుడు నిపుణుల సహాయం తీసుకోవడంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య చిన్న అపార్థాలు, కుటుంబ కలహాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు.

చిన్న వయసులోనే వివాహాలు జరగడం, దాంపత్య జీవితం, కుటుంబ బాధ్యతలను అర్థం చేసుకునేంత భావోద్వేగ పరిపక్వత లేకపోవడం కూడా కొన్ని సందర్భాల్లో సమస్యలకు దారితీయవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే ప్రతి ఆత్మహత్యకు ఒకే కారణం ఉండదని, కుటుంబ పరిస్థితులు, వ్యక్తిగత



సిదం. మోతిరాం జర్నలిస్ట్ కాసిపేట

సమస్యలు, మానసిక ఒత్తిడి తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**సమస్య వస్తే.. మాట్లాడాలి**

జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా అది శాశ్వతం కాదని, ఆత్మహత్య పరిష్కారం కాదనే విషయాన్ని యువత గుర్తించాలని పలువురు కోరుతున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని సూచిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, సమస్యలను ఎదుర్కొనే విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు.

ఆవేశంలో తీసుకున్న ఒక్క నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుంది. సమస్య ఎంత పెద్దదైనా.. మాట్లాడితే పరిష్కారం ఉంటుంది. ప్రాణం తీసుకోవడం మాత్రం పరిష్కారం కాదు.

## రమేష్ గుప్తాను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (26):**

మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన తాజా మాజీ జెడ్పీటీసీ తండ్రి,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తాను ఎమ్మెల్యే సునీత రెడ్డి శనివారం పరామర్శించారు.గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందిన రమేష్ గుప్తా ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్,సర్పంచ్ వెంకటేశ్వర్,నాయకులు మహేందర్ రెడ్డి ఉన్నారు

## పీర్జాదిగూడలో భగత్‌సింగ్ యూత్ ఉత్సవాల జోష్..

- రూ.లక్షకు గణపయ్య లడ్డూ! వేలంలో వంగూరి విష్ణువర్ధన్ కైవసం!
- ఉత్సవాల్లో భక్తుల సందడి.. ఆకట్టుకున్న లడ్డూ వేలం కార్యక్రమం

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 26(మన మీ వార్త)**



పీర్జాదిగూడ లో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వినాయకుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. వేలం పాటలో వంగూరి విష్ణువర్ధన్ రూ.1 లక్షకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ, వినాయకుడి లడ్డూ దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శరత్, షేక్ సమీర్ ప్రకాష్, జయకృష్ణ, ప్రేమ్, వొర వంశీ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు విజయవంతం కావడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## బీరంగూడలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**పటాన్ చేరు సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి :**

- రజక సంఘం అధ్యక్షులు పల్నాటి మహేష్ ఆధ్వర్యంలో..
- తిరుగుబాటు తత్వానికి ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ..
- సమానత్వం కోసం పోరాడిన వీర నారి..



పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ అన్నారు. శనివారం బీరంగూడ లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్ర త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవాడిందన్నారు. రజక సంఘం అధ్యక్షులు పల్నాటి మహేష్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగాపోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి పెట్ మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, ప్రమీల, శికారి రవి, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో అంగరంగ వైభవంగా వినాయకుడి శోభాయాత్ర!

- టీం సవారియా సెట్ ఆశీస్సులతో.. ధర్మేందర్, చేతన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఘనంగా వేడుకలు
- గణపతి నామస్మరణతో మార్మోగిన అన్నపూర్ణ కాలనీ ప్రధాన రహదారి

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 26 (మన మీ వార్త)**



బోడుప్పల్ అన్నపూర్ణ కాలనీ ప్రధాన రహదారి వద్ద వినాయకుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. టీం సవారియా సెట్ ఆశీస్సులతో, ధర్మేందర్, చేతన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఆటపాటలు, ఎల్ఈడీ స్క్రీన్ల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ప్రధాన రహదారి భక్తుల సందడితో కళకళలాడింది.గణపతి నామస్మరణలు, భక్తి గీతాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయకుడి శోభాయాత్రను వైభవంగా నిర్వహించడంతో భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## రాయి సెంటర్ కమిటీ పునర్నిర్మాణానికి ఏకగ్రీవ తీర్మానం



**కాసిపేట, సెప్టెంబర్ 26:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట మండలంలోని గట్రాపల్లి గ్రామపంచాయతీ పరిధి సాలెగూడ గ్రామంలోని కమిటీ హాల్‌లో శనివారం రాయి సెంటర్ కమిటీ నూతన నిర్మాణంపై గ్రామ పెద్దలు, పటేళ్లు, కుల సంఘాల నాయకులు, యువతీ యువకులు సమావేశమై చర్చించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షించేందుకు రాయి సెంటర్ కమిటీని నూతనంగా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గోండు, పర్ధాన్, తోటి, నాయకపోడు, కొలం, అంద్ తదితర ఆదివాసీ వర్గాల ప్రతినిధుల సమన్వయంతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 4న ఆదివారం సాలెగూడ గ్రామంలోని రాయి సెంటర్ భవనంలో కమిటీ నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కాసిపేట మండలంలోని అన్ని గ్రామాల పటేళ్లు, కుల సంఘాల నాయకులు, యువతీ యువకులు, ఆదివాసీ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ పెద్దలు, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ

**మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



జయంతి సందర్భంగా హంటర్ రోడ్డు శాయంపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, గ్రంథాల చైర్మెన్ మీసాల ప్రకాశ్ , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ గార్లు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ,సంబధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలనా





మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, అవసరమైన పనులను నిర్ణీత ప్రణాళిక ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, ఆర్ అండ్ బి ఈఈ రాజేందర్, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారి నటరాజ్, ఇరిగేషన్ డి ఇ సురేష్ బాబు , డి ఇ మధుసూదన్, ఖిలా వరంగల్ నేషనల్ హైవే డి ఇ అమీర్ పాషా తదితర సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## వరంగల్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మాకు స్ఫూర్తిదాయకం

– మాల్దీవుల మహిళా అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రశంస

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మాల్దీవుల సిటీ కౌన్సిల్లకు చెందిన మహిళా అభివృద్ధి కమిటీ (Women Development Committee -- WDC) సభ్యుల బృందం



వరంగల్ జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించింది. హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ (NIRDPR) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాయకత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 30 మంది మహిళా సభ్యులు ఈ అధ్యయన పర్యటనలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, గ్రామ అభివృద్ధిలో పంచాయతీల పాత్ర, మహిళా సంఘాలు ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సభ్యులు పరిశీలించారు.

మొదటి రోజు గంగదేవిపల్లి గ్రామాన్ని సందర్శించిన బృందం గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించింది. అనంతరం సెప్టెంబర్ 26న ముల్కనూరులోని స్వకృషి మహిళా డెయిరీని సందర్శించి, మహిళలు నిర్వహిస్తున్న వివిధ జీవనోపాధి కార్యక్రమాలు, డెయిరీ కార్యకలాపాలను పరిశీలించారు. మహిళలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకొని సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో అమలు చేస్తున్న పలు ప్రభుత్వ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని మాల్దీవుల మహిళా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రశంసించారు. జిల్లా కలెక్టర్‌తో సమావేశం పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ వై.వి. గణేష్‌తో మహిళా అభివృద్ధి కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా చారిత్రక నేపథ్యం, జిల్లా పరిపాలనా వ్యవస్థ, వివిధ శాఖల అధికారులు నిర్వహిస్తున్న పాత్ర, మహిళా సాధికారత కార్యక్రమాలు, కిశోర బాలికల వికాసం, పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరు, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. జిల్లాలో మహిళల ఆర్థిక సాధికారత, స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి అవకాశాల కల్పన, గ్రామీణాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యంపై జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న మాల్దీవుల సిటీ కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు. వరంగల్ జిల్లాలో అన్ని రంగాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చాయని, ఇలాంటి కార్యక్రమాలను తమ దేశంలో కూడా అమలు చేసేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

పర్యటనలో పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కే. నాగపద్మజ, చీ×=ఞూ= కోర్సు డైరెక్టర్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా, అసిస్టెంట్ ప్రొఫెసర్, అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. అనిల్ కుమార్, అరుణ్ రాజ్, NIRDPR కోర్స్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్‌లో రాణించాలి

– వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నం వెంకటేశ్వర్లు



మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

విద్యార్థులు లాన్ టెన్నిస్‌లో ప్రతిభను పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు, లాన్ టెన్నిస్ పోటీల కన్వీనర్ మన్నం వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాఠశాలల అండర్-14, అండర్-17 బాలబాలికల లాన్ టెన్నిస్ సెలెక్షన్స్ హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు పీఈటీలు కృషి చేయాలని అన్నారు. సెలెక్షన్స్‌లో పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పాఠశాలల క్రీడల కార్యదర్శి పుల్ల అనిల్ కుమార్, పీడిలు జన్ను బాబు, వెంకటేశం, పాషా, సమ్మయ్య, సలార్, పాక శ్రీనివాస్, రఘువీర్, కరిత, హేమలత, స్వరూప, మల్లయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలి

– శాఖల సమన్వయంతో నిధులను సద్వినియోగం చేయాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





జిల్లాలో వీబీజీ--రామ్‌జీ (ఎదీ--+ =ూవీ +), వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళిక, ఎల్‌నినో ప్రభావం నివారణ ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గ్రామ పంచాయతీ ప్రణాళిక రూపకల్పన, ఇందిరమ్మ ఇండ్లు, రూఫ్ రీప్లేస్‌మెంట్, నీటి సంరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 అక్టోబర్ నుంచి 2027 జూన్ వరకు గ్రామ పంచాయతీల వారీగా అవసరాలను గుర్తించి, ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా సమగ్ర గ్రామ పంచాయతీ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామాల అవసరాలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, వ్యవసాయం, నీటి సంరక్షణ తదితర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన ముందస్తు నివారణ చర్యలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి కుంటల నిర్మాణానికి ప్రాధాన్యత

నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే ఇంటి కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

శాఖల సమన్వయంతో నిధుల సద్వినియోగం

ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్, గ్రామ పంచాయతీ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న నిధులను సమగ్ర ప్రణాళికతో వినియోగించి, నిధుల దుర్వినియోగానికి తావులేకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్లలో అర్హులకు ప్రాధాన్యత

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి 2,000 ఇండ్ల చొప్పున, అందులో 500 ఇండ్లను రూఫ్ రీప్లేస్‌మెంట్‌కు, 1,500 ఇండ్లను గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు ప్రాధాన్యతా క్రమంలో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా సొంత ఇల్లు లేని అర్హులైన కుటుంబాలను గుర్తించి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో వారికి ప్రాధాన్యత కల్పించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించి, నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,డిఆర్డిఓ నాగపద్మజా,జడ్పీ సీఈవో వసంత,మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, హౌసింగ్ పి డి విష్ణు వర్ధన్ రెడ్డి, డిపివో కల్పన సంబంధిత శాఖల అధికారులు పాల్గొని గ్రామ పంచాయతీ ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, నీటి సంరక్షణ, ఎల్‌నినో ప్రభావం నివారణ చర్యలు, నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# రవి మహల్ నందు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోమాత మహత్యం పై ఆధ్యాత్మిక ప్రవచనం

– సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్ర మండలి అద్యక్షులు బొమ్మిడి అశోక్ఖు

మీ వార్త సెప్టెంబర్ 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు సూర్యాపేట రవి మహల్ నందు ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోమాత మహత్యంపై ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమం నిర్వహించ బడుతుందని సూర్యాపేట సేవ మరియు ఆద్యాత్మిక మిత్రమండలి అధ్యక్షులు బొమ్మిడి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమం ఖచ్చితంగా సమయానికి ప్రారంభం అవుతుంది , కాబట్టి పట్టణ ప్రజలు ముందుగానే సభా వేదికకు చేరుకోవాలని తెలిపారు. పైన హాలు నిండిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోను లోపలికి అనుమతించబడదని, హాల్ నిండిన తర్వాత కింద డైనింగ్ హాలు మరియు బయట ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా కార్యక్రమాన్ని వీక్షించవచ్చని చెప్పారు. చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించాలంటే ముందుగానే రావాలని తర్వాత వచ్చి నిర్వాహకులను ఇబ్బంది పెట్టవద్దని వారు తెలిపారు. అత్యద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక ప్రసంగము గోమాత మీద మనము కనివిని ఎరగని రీతిలో లో ఈ ప్రసంగం ఉండబోతుంది కాబట్టి సూర్యాపేటలోని ఆధ్యాత్మికవేత్తలు ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని వారు తెలిపారు. తాము అడగగానే రవి మహల్ ను ఉచితంగా అందిస్తున్న కర్నాటి రవికి , మరియు ఖ3 యాడ్ ఏజన్సి ప్రసన్న కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సేవా మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి కార్యదర్శి వీరవల్లి విజయశంకర్, కోశాధికారి నూకల శైలేందర్, సభ్యులు కర్నాటి రవి, వాస చంద్రశేఖర్,, గుండా సృజన్, బొమ్మిడి సంతోష్, ఇమ్మడి సందీప్, బేతు కిషోర్, కడుదుల రోహిత్ తూముల ప్రవీణ్, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోకోపై ఫోకస్.. నేడు విండీస్‌తో భారత్ తొలి వన్డే


**మ. 2 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియోస్టార్‌లో లైవ్**




**తిరువనంతపురం:** వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని టీమిండియా స్వదేశంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. ఆదివారం జరిగే తొలి పోరులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ప్రపంచకప్‌కు ముందు భారత్ 14-20 వన్డేలు మాత్రమే ఆడనుండటంతో ప్రతి మ్యాచ్‌నూ ఉపయోగించుకోవాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ (రోకో)సన్నద్ధతతో పాటు యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డి లాంటి యువ ఆటగాళ్లకు తగినంత మ్యాచ్ ప్రాక్టీస్ కల్పించనుంది. మరోవైపు, న్యూజిలాండ్, శ్రీలంక చేతిలో వన్డే సిరీస్‌లు ఓడిపోవడమే కాకుండా విండీస్ బోర్డు తమ కాంట్రాక్ట్ ఫీజుల్లో 25 శాతం కోత విధించడంతో కరీబియన్ ఆటగాళ్లు అసంతృప్తితో ఉన్నారు. మైదానంలో, వెలుపల అనేక ఆర్థిక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న విండీస్ జట్టు.. భారత్‌కు ఏమేరకు పోటీ ఇస్తుందో చూడాలి.

## ఐపీవోకి అరడజన్ సంస్థలు

**సెబీకి దరఖాస్తు చేసుకున్న పలు కంపెనీలు**




**న్యూఢిల్లీ :** స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి అరడజన్‌కు పైగా కార్పొరేట్ సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఇందుకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ప్రిస్టేజ్ గ్రూపుతోపాటు బన్‌గంగ గోల్డ్ అండ్ డైమండ్స్, డియాన్ ఎనర్జీ, విశాల్ నిర్మిత్, జే ఇన్‌ఫ్రాటెక్, అన్మోల్ ఇండస్ట్రీ, అరేట్ 22 లిమిటెడ్ ఉన్నాయి. ప్రిస్టేజ్ గ్రూపు రూ. 2,700 కోట్ల నిధుల సమీకరణకోసం సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ప్రముఖ ఆభరణాల సంస్థ బన్‌గంగ గోల్డ్ అండ్ డైమండ్ కూడా సెబీ బాట పట్టింది. రూ. 720 కోట్ల నిధుల సేకరణకు దరఖాస్తు చేసుకున్నది. డియాన్ ఎనర్జీ కూడా దరఖాస్తు చేసుకున్నది. రూ. 145 కోట్ల నిధుల సేకరణకు విశాల్ నిర్మిత్ ఐపీవోకి రాబోతున్నది. జే ఎన్‌ఫ్రాటెక్ ఐపీవో కోసం సెబీ బాట ప ట్టింది. 600 కోట్ల నిధుల సమీకరణ కోసం. ప్రముఖ బిస్కెట్ల తయారీ సంస్థ అన్మోల్ ఇండస్ట్రీస్ సెబీ బాట పట్టింది. వ్యాపార విస్తరణకు అవసరమయ్యే నిధుల్లో రూ. 1,800 కోట్లను వాటాల విక్రయం ద్వారా సేకరించాలనుకుంటున్నది. రూ. 440 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి అరేట్ 22 లిమిటెడ్ సెబీకి విన్నవించుకున్నది.

## సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాది...




మీ వార్త సెప్టెంబర్ 26సూర్యపేట జిల్లా ప్రతినిధి

:ఆరోగ్యకరమైన సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాదని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. భారతీయ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) పాఠ్య ప్రణాళికలో భాగంగా భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి కేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.నర్సింగ్ విద్యార్థులకు ఆసుపత్రి సేవలతో పాటు పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ బాధ్యతపై అవగాహన ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఘన వ్యర్థాలను వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి ప్రక్రియలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా క్షేత్రస్థాయి అవగాహన పొందారని పేర్కొన్నారు. తాము నేర్చుకున్న పర్యావరణ పరిరక్షణ అంశాలను సమాజంలో ప్రజలకు కూడా వివరించాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్ విద్యార్థులకు వివిధ వ్యర్థాల నిర్వహణ విధానాలను వివరించారు. భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మతకల చలపతిరావు ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వంతో ఫీల్డ్ విజిట్ నిర్వహించినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సారథి, ప్రిన్సిపాల్ కీర్తన, సౌమ్య, జానకి, సిరీష, శైలజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పొందారు.

# ఫారం-6లో చట్ట, రాజ్యాంగ విరుద్ధమైన మార్పులు

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఓటరు నమోదు ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేసిన మార్పుల వల్ల తొలిసారి ఓటు వేస్తున్న జెన్‌జీ ఓటర్లకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆరోపించింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఉద్దేశపూర్వకంగా చట్టాన్ని, రాజ్యాంగ పద్ధతులను ఉల్లంఘించి ఫారం 6ను ఏకపక్షంగా మార్చారని విమర్శించింది. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి, ఆయనను జవాబుదారీగా చేయాలని కోరింది. యువ ఓటర్ల కోసం ప్రత్యేక నమోదు శిబిరాలను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందించి, ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

శుక్రవారం రాత్రి ఆలస్యంగా ఆందోళనకు గురైన ఎన్నికల సంఘం యువ ఓటర్ల కోసం ప్రత్యేక నమోదు శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది. సోషల్ మీడియా ద్వారా ఓటర్ ప్రత్యేక నమోదు శిబిరాలకు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించింది. కానీ స్వయంగా సీఈసీయే ఫారం- 6లో స్పష్టంగా చట్టవిరుద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన మార్పులు చేసి, యువ ఓటర్లను చేర్చడాన్ని దాదాపు అసాధ్యం చేశారు. దరఖాస్తుదారుడి తల్లిదండ్రులు లేదా తాతలు గత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఉన్నారా? లేదా? అనే వివరాలను కోరుతూ ఫారం-6లో ఒక కొత్త తప్పనిసరి విభాగాన్ని చేర్చారు. ఇది తొలిసారి ఓటు వేస్తున్న జెన్‌జీ ఓటర్లకు అడ్డంకిగా మారింది. ఈ మార్పు పూర్తిగా చట్టవిరుద్ధం- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

**ఫారం-6ను దొంగచాటుగా మార్చారు**

2026 జులై ప్రారంభంలో ఎలాంటి అధికారిక ప్రకటన



లేకుండా ఫారం-6ను దొంగచాటుగా మార్చారని జైరాం రమేశ్ ఆరోపించారు. ఇది ఈసీ మొదటి ఉల్లంఘన అని పేర్కొన్నారు. 'ఉల్లంఘన 2: ఫారం- 6ను సవరించే అధికారం ఈసీఐకి లేదు. ప్రజా ప్రాతినిధ్య చట్టం- 1950 ప్రకారం ఈ అధికారం కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంది. ఇది ఎన్నికల సంఘం స్పష్టమైన అతిక్రమణ. ఉల్లంఘన 3: ఓటర్ల నమోదు నిబంధనలు- 1960 ప్రకారం ఎలాంటి సవరణ చేయకుండా ఫారం-6ను మార్చారు. పార్లమెంటుకు సరైన సమాచారం ఇచ్చి కేంద్ర ప్రభుత్వం మాత్రమే అలా చేయగలదు. ఒక శాసనబద్ధమైన ఫారంను, కలవరపడిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ద్వయం ఆదేశాల మేరకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా మార్చారు. సుప్రీంకోర్టు తక్షణమే సుమోటోగా కేసును స్వీకరించి, ఈ విషయానికి సీఈసీని జవాబుదారీగా చేయాలి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్లుగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారడం ద్వారా తన తప్పును సరిదిద్దుకోవచ్చు. ముఖ్యంగా భారత యువత అటువంటి చర్యను ఆమోదిస్తుంది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**'జ్ఞానేశ్ కుమార్ చట్టాన్ని ఉల్లంఘించారు'**

ా×=కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 10 నెలల వ్యవధిలో కనీసం 14సార్లు అభ్యంతరం వ్యక్తం చేశారని ఇటీవలే ఓ ప్రముఖ పత్రిక తన నివేదికలో పేర్కొనడంపైనా జైరాం రమేశ్ స్పందించారు. యువ, తొలిసారి ఓటు వేసేవారు ఎలాంటి వేధింపులు లేకుండా తమ ఓటు హక్కును నమోదు చేసుకోగలిగేలా ఫారం-6కు సంబంధించిన చట్టవిరుద్ధమైన, అనధికారిక మార్పులను వెనక్కి తీసుకోవాలని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు కోరారని పేర్కొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగ సంప్రదాయాలు, పద్ధతులను ఉల్లంఘించడమే కాకుండా పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని కూడా ఉల్లంఘించారని మండిపడ్డారు. ఆయన పదవిలో కొనసాగడం భారత ప్రజలను అవమానించడమేనని అభిప్రాయపడ్డారు.

**జ్ఞానేశ్‌పై విపక్షాలు ఫైర్- బీజేపీ మద్దతు**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాలు పట్టుపడుతుండగా, ఆయనకు బీజేపీ మద్దతుగా నిలిచింది. ఎన్నికల ఓటముల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలని ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేసింది. ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించి ఉంటే కేరళ వంటి రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు గెలిచి ఉండేవి కావని పేర్కొంది. మరోవైపు, కేంద్ర మంత్రి, ఎన్‌డీఏ మిత్రపక్ష పార్టీ ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నాయకుడైన చిరాగ్ పాసవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా సీఈసీ ఈ ఆరోపణలపై స్పందించాలని కోరారు.

# హుగ్లీలో టెన్షన్ టెన్షన్

## టీఎంసీ ఎమ్మెల్యే కారుపై కోడి గుడ్లు, రాళ్లతో దాడి

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ వర్గం నేతలకు వరుసగా చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. హుగ్లీ జిల్లాలో టీఎంసీ అగ్రనాయకురాలు మమతా బెనర్జీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరయ్యేందుకు సెరాంపుర్‌కు వెళ్తున్న టీఎంసీ ఎమ్మెల్యే కునాల్ ఘోష్ కారుపై మూక దాడి జరిగింది. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై నల్ల జెండాలు పట్టుకున్న కొందరు వ్యక్తులు రాళ్లు, కోడి గుడ్లు విసిరారు. టీఎంసీ, మమత బెనర్జీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దాడిలో కునాల్ ఘోష్ స్వల్పంగా గాయపడినట్లు తెలుస్తోంది.

**ఇది జంగిల్ రాజ్ పాలన : కునాల్ ఘోష్**

తనపై జరిగిన దాడిని కునాల్ ఘోష్ ఖండించారు. బీజేపీ పాలనను జంగిల్ రాజ్‌గా అభివర్ణించారు. బీజేపీ నాయకులు తన కారుపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేసి రహదారిని దిగ్బంధించారని ఆరోపించారు. తనపై దాడి జరిగిన సమయంలో అక్కడ పోలీసులు ఎవరూ లేరని చెప్పారు. తాను ఇప్పుడు కోల్‌కతాకు తిరిగి వెళ్తున్నానని అన్నారు. తనపై దాడి చేసినవారిపై ఫిర్యాదు చేయడానికి నేరుగా లాల్ బజార్ లేదా భవాని భవన్‌కు వెళ్తానని స్పష్టం చేశారు.

**మిమ్మల్ని ర్యాలీకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు**

తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కునాల్ ఘోష్‌పై జరిగిన దాడిపై బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సెరాంపుర్‌లో జరగనున్న ర్యాలీకి హాజరు కాకుండా అడ్డుకునేందుకు తృణమూల్ కాంగ్రెస్‌లోని తమ వర్గానికి చెందిన నాయకులను గృహ నిర్బంధంలో ఉంచారని ఆరోపించారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలు సభాస్థలికి వెళ్లే మార్గాన్ని స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. తమ పార్టీ నిర్వహిస్తున్న ర్యాలీకి వెళ్లేందుకు తనను అనుమతించడం లేదని అన్నారు. టీఎంసీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పోలీసులు, బీజేపీ ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. కునాల్ ఘోష్ ప్రయాణిస్తున్న కారుపై బీజేపీ గుండాలు దాడి చేశారని మండిపడ్డారు.

"సెరాంపుర్ ర్యాలీ కోసం మేము 15 రోజుల ముందే కోర్టు అనుమతి తీసుకున్నాము. అయినా పోలీసులు నన్ను ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదు. బీజేపీకి చెందిన అరాచక శక్తులు రోడ్లను దిగ్బంధించాయి. పోలీసులు ఎక్కడా



కనిపించడం లేదు. పైగా వారు ఈ రోడ్లు దిగ్బంధించిన వారికి సహకరిస్తున్నారు. బీజేపీ నాయకుల దాడిలో టీఎంసీ నేత కునాల్ ఘోష్ కారు ధ్వంసమయ్యింది. ఆయనపై కూడా దాడి జరిగింది. మీరే చెప్పండి ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామమేనా? నిజంగానే మీకు (బీజేపీనుద్దేశించి) ప్రజల మద్దతు ఉంటే ప్రతిపక్షాన్ని ఎందుకు అణచివేస్తున్నారు? పోలీసులు తమ యూనిఫాం తీసేసి బీజేపీ జెండాను పట్టుకుంటే సరిపోతుంది. ఇలాంటి ఘటనలు ఆకృత్యాలు కిందికి వస్తాయి. ఇలాంటి ఆకృత్యాలు ఆఫ్రికా దేశాలలో కనిపిస్తాయి. బీజేపీ పాలిత ప్రాంతాలైన ఉత్తర్ ప్రదేశ్, బిహార్‌లలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం లేదు. నా సెరాంపుర్ ర్యాలీ కోర్టు అనుమతితోనే జరుగుతోంది. ఇది సజావుగా సాగేలా చూడటం పోలీసులు, అధికారుల బాధ్యత. కానీ పోలీసులు అసలేం పట్టించుకోవడం లేదు"

**సువేందుకు కల్యాణ్ బెనర్జీ ఫైర్**

మరోవైపు, టీఎంసీ సీనియర్ నేత కల్యాణ్ బెనర్జీ సైతం బీజేపీపై మండిపడ్డారు. గత రెండు మూడు రాత్రులుగా సెరాంపుర్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు ఇంటింటికీ వెళ్లి మమత ర్యాలీకి హాజరైతే అరెస్టు చేస్తామని ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. శనివారం ఉదయం కూడా రిష్రాలోని 5, 6వ వార్డులలో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు బయటకు వస్తే అరెస్టు చేస్తామని హెచ్చరించారని అన్నారు. పోలీసు అధికారాలను అత్యంత చురుకుగా దుర్వినియోగం చేస్తున్న వ్యక్తి సెరాంపుర్ ఇన్‌స్పెక్టరేనని విమర్శించారు. సువేందు అధికారి అతన్ని ఎంతకాలం కాపాడగలరో తాను చూస్తానని, ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సువేందు అధికారి బీజేపీ అంటేనే గూండాయిజం, అరాచకం, పోలీసులను ఇంటి పనివాళ్లగా వాడుకోవడమని నిరూపించారని ఎద్దేవా చేశారు. మరోవైపు, ఇది సామాన్య ప్రజల నిరసన కాదని, బీజేపీ ముందస్తు ప్రణాళికతో చేసిన దాడి అని టీఎంసీ నేత అసిత్ మజుందార్ ఆరోపించారు.

**బీజేపీ ఏమందంటే?**

మరోవైపు, టీఎంసీ సీనియర్ నేత, ఎమ్మెల్యే కునాల్ ఘోష్‌పై జరిగిన దాడిపై బంగాల్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ స్పందించింది. ఈ ఘటనను ప్రజల నుంచి వచ్చిన స్వచ్ఛంద స్పందనగా అభివర్ణించింది. ఈ మేరకు ఉత్తరపారా బీజేపీ ఎమ్మెల్యే దీపాంజన్ చక్రవర్తి వ్యాఖ్యానించారు.

# సెప్టెంబర్ 30న ఇండి కూటమి పార్టీల కీలక భేటీ!

కేంద్ర ఎన్నికల సంఘంలో సభ్యుల మధ్యే అభిప్రాయ భేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు రావడం, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ విధానంపై ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఇప్పుడు ప్రతిపక్ష ఇండి కూటమి కీలక సమావేశానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న దిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలు, సర్ ప్రకియపై తమ తదుపరి కార్యాచరణ, సీఈసీని తొలగించాలన్న డిమాండ్‌పై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాల్ని ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఇక దానికి ముందుగానే సెప్టెంబర్ 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై తమ భవిష్యత్ వ్యూహాన్ని ఖరారు చేయనుంది. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే ఈ అంశంపై పరస్పరం సంప్రదింపులు జరుపుతున్నాయి. ఇప్పటికే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాల్ని పరిశీలిస్తున్నాయి. దీనిపై చర్చలు జరుపుతూ, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటుండగా 1-2 వారాల్లో పార్లమెంట్ ఉభయ సభల్లో (రాజ్యసభ, లోక్‌సభలో) ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అంతకుముందు ఈ ఏడాదిలోనే రెండు సార్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు ఇలాంటి నోటీసుల్ని ప్రవేశపెట్టగా అప్పుడు తిరస్కరణకు గురయ్యాయి. ఇప్పుడు మూడో ప్రయత్నంగా మరోసారి అదే చేయాలని చూస్తున్నాయి.

**సెప్టెంబర్ 29న సీడబ్ల్యూసీ భేటీ**

ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ కూడా ఈ అంశంపై తన వ్యూహాన్ని ఖరారు చేసేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఇక్కడ కూడా సీఈసీ, ా×= వివాదంపై పార్టీ తదుపరి కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 25న కాంగ్రెస్ పార్టీ- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విస్తృతంగా నిరసనలు కూడా నిర్వహించింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 30న దిల్లీలో ఇండి కూటమి సమావేశం ఉండొచ్చని సీపీఐ లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య వెల్లడించారు. ఈ చర్చలు ఇండి కూటమికి మాత్రమే పరిమితం కాకుండా, ఇతర ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ ప్రతినిధులు, మేధావి వర్గం, సంబంధిత పౌరులను కూడా భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. 'ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు బయటపడిన తర్వాత సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత ఏ మాత్రం లేదు. ఓటర్ల హక్కుల్ని కాలరాస్తున్న సర్ ప్రక్రియను నిలిపివేసి, ఆయన రాజీనామా చేయాల్సిందే' అని ఆయన డిమాండ్ చేశారు. వామపక్షాలు సహా మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు సీఈసీని తొలగించాలని, ా×= ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ (ఎం) మధ్య బంగాల్‌లో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం అంశంలో మాత్రం సమన్వయం కోసం సంప్రదింపులు జరుగుతున్నాయి.

**వివాదానికి కారణమైన 14 అభ్యంతరాల రిపోర్ట్**

ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక రిపోర్ట్ ఈ తాజా రాజకీయ పరిణామాలకు కేంద్రంగా నిలిచింది. దాని ప్రకారం ఎన్నికల సంఘం కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల కాలంలో 14 సందర్భాల్లో ఎన్నికల సంఘం నిర్ణయాలు సహా ా×= ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

## 'సర్' నోటీసులు.. అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత విచారణకు రానక్కర్లేదు

**ఢిల్లీ:** సర్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. అంతర్గత విభేధాలు బయటపడిన తర్వాత తొలిసారి జరిగిన భేటీకి సీఈసీ జ్ఞానేశ్‌కుమార్, ఈసీలు సందు, జోషి హాజరయ్యారు. 'సర్'పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. 'సర్'లో అభ్యంతరాలపై నవంబర్ 30 వరకు గడువు పొడిగించింది. నోటీసులు అందుకున్నవారు బీఎల్‌వోను కలవక్కర్లేదని.. బీఎల్‌వోలే ఓటర్లక ఇళ్లకు వస్తారని ఈసీ తెలిపింది. ఎస్ఐఆర్‌లో నోటీసు వచ్చిన వారికి బీఎల్‌వోలు ఇంటికి వచ్చి డాక్యుమెంట్లు తీసుకొని ఈసీఐనెట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈఆర్వో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అసాధారణ పరిస్థితుల్లోనే ఆన్‌లైన్ హియరింగ్. కుటుంబ సభ్యుడు కూడా హాజరు కావచ్చు. రాత్రి షెల్టర్లు, కార్మికులు, పేదలు, నిరాశ్రయుల కోసం డీఈవోలు సహాయ కేంద్రాలు, స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి" అని సీఈసీ పేర్కొన్నారు. "ఎస్ఐఆర్ ఫామ్-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఎస్ఐఆర్ కాకుండా ఇతర సమయాల్లో సాధారణ నియమాల ప్రకారం ఫామ్‌లు వాడాలి. ఈసీఐనెట్‌ను సీనియర్ డీఈసీ అధ్యక్షతన కమిటీ సమీక్షిస్తుంది. కొత్త ఐటీ మాడ్యూళ్లు కమిటీ ఆఫ్ ఆఫీసర్స్ ద్వారా ఆమోదం తీసుకోవాలి. ఢిల్లీ క్లెయిమ్స్, అబ్జెక్షన్లు 30 అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 30 నవంబర్ 2026 వరకు పొడిగింపు. మహారాష్ట్రలో క్లెయిమ్స్ 12 అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 10 నవంబర్ 2026 వరకు పొడిగిస్తున్నాం" అని సీఈసీ తెలిపారు. ఎస్ఐఆర్ 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తయింది. ఓటర్లు, యువకులు కంటిన్యుయస్ అప్‌డేషన్ ద్వారా పేరు చేర్చుకోవచ్చు. ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలని సీఈవోలకు ఈసీ ఆదేశించింది. కమిషన్ సమావేశాలకు ముందుగా అజెండా, తర్వాత మినిట్స్ జారీ చేయాలి. అధికారుల ఏపీఏఆర్‌లు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలి. విదేశీ పర్యటనలకు కమిషన్ అనుమతి తప్పనిసరి" అని సీఈసీ స్పష్టం చేశారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు మరింత సమయం ఇవ్వండి

పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంపీల గళానికి మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కేంద్ర మంత్రి, ఎన్డీఏ మిత్రపక్ష నేత జితన్ రామ్ మాంజీ ఒక లేఖ రాశారు. పార్లమెంట్‌లో అత్యంత కీలకమైన బిల్లులపై చర్చ జరిగే తరుణంలో, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలకు సభలో మాట్లాడేందుకు మరికొంత అదనపు సమయం కేటాయించాలని ఆయన ఆ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ఎన్డీఏ ఎంపీలతో నిర్వహించిన ఒక సమావేశంలో ఈ ప్రధానాంశం చర్చకు వచ్చినట్లు మాంజీ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ గజేంద్ర సింగ్ పటేల్ ఈ ప్రస్తావన తెచ్చారని తెలిపారు. తమ సామాజిక వర్గానికి చెందిన ప్రత్యేక సమస్యలు, అంశాలను సభలో వివరంగా ప్రస్తావించేందుకు ఎస్సీ, ఎస్టీ ఎంపీలకు తగినంత సమయం అవసరమని పటేల్ కోరినట్లు మాంజీ తన లేఖలో ప్రస్తావించారు. ఎంపీ గజేంద్ర సింగ్ పటేల్ చేసిన ఈ అభ్యర్థనను సీరియస్‌గా పరిగణించి, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అవసరమైతే తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన స్పీకర్‌ను కోరారు. మరోవైపు, సభలో తమకు అసలు సమయమే కేటాయించడం లేదని తాము అనడం లేదని.. తమ వర్గాల సమస్యలపై మరింత లోతుగా చర్చించేందుకు కేటాయించిన సమయాన్ని మరింత పెంచాలని మాత్రమే కోరుతున్నట్లు ఎంపీ పటేల్ గతంలో ఒక మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

## నాగాలాండ్‌లో కల్తీ మద్యం కలకలం



నాగాలాండ్‌లో కల్తీ మద్యం అనుమానిత ఘటనలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల్లో మద్యం సేవించిన తర్వాత 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మొకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, ట్యూన్‌సాంగ్ జిల్లాలో 11 మంది మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ ఐ.బంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? దాని సరఫరా వెనుక ఎవరున్నారు? అనే అంశాలను సిట్ దర్యాప్తు చేస్తోంది. మద్యం నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం గువాహటికి పంపించారు. మరణాలకు అసలు కారణం ఏంటో పరీక్షల తర్వాత స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు. కొన్ని ఆధారాలు లభించాయని, అయితే దర్యాప్తు ప్రారంభ దశలో ఉన్నందున వివరాలు వెల్లడించలేమని సీనియర్ ఎస్పీ వెసుప్రా కెజో తెలిపారు. మరణాల నేపథ్యంలో పోలీసులు పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 19 మందిని అరెస్టు చేశారు. దాదాపు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గుర్తుతెలియని, లేబుల్ లేని లేదా అనుమానిత అక్రమ మద్యాన్ని తాగవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. మద్యం తాగిన తర్వాత తల తిరగడం, చూపు మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని హెచ్చరించారు. నాగాలాండ్‌లో 1990 నుంచి మద్య నిషేధ చట్టం అమల్లో ఉంది.

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'

అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాన్ని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాన్ని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాన్ని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతున్నారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉన్నవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామ్నాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

# మన్మోహన్‌సింగ్ జీవితం అన్ని తరాలకు ఒక స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి
దేశ ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవని అభివర్ణించారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి గుండెకాయలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో భారత మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. తరతరాలకు దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని వివరించారు. ఆయన తన విజ్ఞానాన్ని పూర్తిగా దేశానికే అంకితం చేశారంటూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పై ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రశంసలు జల్లు కురిపించారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన సరళీకృత విధానాలు తెచ్చారని గుర్తు చేశారు. భారత్‌ను సంక్షోభం నుంచి దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గట్టెక్కించారని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టింది మన్మోహన్ సింగ్ అని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలన్నీ పేదలకు మేలు చేసేవేనని పేర్కొన్నారు. నాడు తెలంగాణ బిల్లుపై ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతకం చేశారని అన్నారు.

**వారి పేర్లు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి**

మన్మోహన్‌సింగ్ జీవితం జెన్‌జీ సహా అన్ని తరాలకు ఒక స్ఫూర్తి అని సీఎం తెలిపారు. మారుమూల గ్రామం నుంచి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ వరకు మన్మోహన్‌సింగ్ విద్యాభ్యాసం సాగిందని, తన చదువు, విజ్ఞానం అంతా దేశానికే ఉపయోగపడాలని భావించి భారత్‌కు తిరిగివచ్చారని గుర్తు చేశారు. మన్మోహన్‌సింగ్, పీవీ నర్సింహారావు ఆలోచనల ఫలితమే సరళీకృత ఆర్థిక విధానమని, ఆనాడు ఇద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయాలే ఇవాళ దేశాన్ని పటిష్ఠంగా నిలబెట్టాయని, ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయని కొనియాడారు.

దేశం విషయానికి వస్తే నెహ్రూ– సర్దార్ వల్లాభాయ్ పటేల్ జోడీ శాశ్వతంగా నిలిచిపోతుందని రేవంత్ రెడ్డి తెలిపారు.



తెలంగాణ విషయంలో మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ పేర్లు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆర్థికంగానే కాదని రాజకీయంగా కూడా దేశం కొన్నాళ్లు సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని, దేశం రాజకీయ సంక్షోభంలో ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ దేశ పగ్గాలు చేపట్టారని వెల్లడించారు.

**ఎకనామిక్ ఫైటర్ మన్మోహన్‌సింగ్**

మన్మోహన్‌సింగ్ సరళీకృత ఆర్థికవిధానాల వల్లే ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ ఆర్థిక పరిజ్ఞానం తెలిసి పీవీ నర్సింహారావు బాధ్యతలు ఇచ్చారని, మన్మోహన్‌సింగ్‌ను ఎకనమిక్స్ టైమ్స్ ఎకనమిక్ ఫైటర్‌గా వర్ణించిందని గుర్తు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 104 నియోజకవర్గాల్లో పావు వంతు ఓట్లు గల్లంతు

**వరంగల్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. దేశ భవిష్యత్తును, నాయకుల గెలుపోటములను నిర్ణయించేది ఓటు హక్కే. అయితే ఇటీవల తెలంగాణలో ఓట్ల గల్లంతు అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సమూల ప్రక్షాళన కోసం సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం రాష్ట్రంలోని మెజారిటీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు మాయమవడం ఎన్నికల ప్రక్రియపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.తెలంగాణలోని దాదాపు 104 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికలతో పోలిస్తే? ప్రతి నాలుగు ఓట్లలో ఒక ఓటు గల్లంతయ్యే ప్రమాదం కనిపిస్తోంది. గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చిన వారు, మరణించిన వారు, ఒకటికి మించి ఓట్లు ఉన్నవారు? అనే నిబంధనల కింద ఈ పేర్లను గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు ప్రక్రియలో కేవలం సాంకేతిక లోపాలు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారుల తీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. మరణించిన వారిగా చూపిన కేసుల్లో అత్యధిక శాతం మంది ఇతర కారణాల వల్ల తొలగించబడినవారే కావడం గమనార్హం.ఈ ఓట్ల గల్లంతు జాబితాలో మహిళల పేర్లు గణనీయంగా ఉండటం మరో కీలక పరిణామం. తొలగించబడిన ఓట్లలో సగానికి పైగా మహిళలవే ఉండగా, వారిలోనూ వివాహం తర్వాత నివాసాలు మారిన వారు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. అలాగే, వివిధ వయసుల వారూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఉన్నత చదువుల నిమిత్తం లేదా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారి పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయి.మరోవైపు మైనారిటీ ఓటర్ల తొలగింపు అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కొన్ని




నియోజకవర్గాల్లో జనాభా నిష్పత్తితో పోలిస్తే, ఆ వర్గానికి చెందిన పేర్లు తొలగింపు జాబితాలో కొద్దిగా ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. అయితే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మతం ఆధారంగా ఓటర్ల జాబితా తయారీ జరగదని, కేవలం పేర్ల ఆధారంగానే అంచనా వేస్తారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.కొన్ని నిర్దిష్ట పోలింగ్ బూత్‌లలో అత్యధిక సంఖ్యలో ఓట్లు తొలగించబడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో ఓట్లు అన్ ట్రేసబుల్ గా గుర్తించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి సరైన విచారణ జరపకపోవడం, లేదా ఓటర్లు అందుబాటులో లేనప్పుడు సరైన సమాచారం సేకరించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారుఓటరు జాబితా రూపకల్పన అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. కానీ, ఈ తరహా భారీ ఎత్తున ఓట్ల గల్లంతు ప్రజల ఓటు హక్కును కాలరాసే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికల్లో ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనను మరింత పకడ్బందీగా చేయాలి. పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి అధికారులకు సరైన శిక్షణ ఇవ్వడం, ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనప్పుడు వారికి తగిన సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టాలి. అప్పుడే ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం బలపడుతుంది, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లుతుంది.

# సునీల్ బన్సాల్ ఫిర్ ఆగయా...

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ రాజకీయాల్లో అధిష్టానం కీలక అడుగు వేసింది. రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ వ్యూహకర్త సునీల్ బన్సల్‌నే మళ్లీ నియమిస్తూ, ఆయనకు సహకారంగా ఇద్దరు సహ ఇన్‌ఛార్జులను కూడా రంగాంలోకి దించింది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఏకంగా 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే కాకుండా, దాదాపు 35 శాతానికి పైగా ఓట్ షేర్ సాధించి కమలదళం చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ గెలుపు ఇచ్చిన ఊపుతో, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనన్న భావనను ప్రజల్లో బలంగా నాటడమే ప్రాథమిక లక్ష్యంగా బన్సల్ నాయకత్వంలో కొత్త టీమ్ రంగంలోకి దిగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వరుస పరాజయాలు, నాయకుల వలసలు, అంతర్గత సంక్షోభంతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సొంత కేడర్‌ను కాపాడుకునేందుకు ఆ పార్టీ గులాబీ అధినేతలు ఆపసోపాలు పడుతున్నారు. ఈ రాజకీయ శూన్యతను పూర్తిగా వాడుకుని, బీఆర్ఎస్ ఆక్రమించి ఉన్న ద్వితీయ స్థానాన్ని తమ వశం చేసుకోవడం బన్సల్ టీమ్ ముందున్న అత్యంత ప్రధానమైన టాస్క్. తెలంగాణలో రాజకీయ పోరును ఇకపై కాంగ్రెస్ లబ బీజేపీ గా మార్చడమే వారి అసలైన వ్యూహం. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి విజయతీరాలకు చేర్చడంలో సునీల్ బన్సల్ పాత్ర అత్యంత కీలకం. బూత్ స్థాయి నెట్‌వర్క్ నిర్వహణలో మరియు ఆర్గనైజేషనల్ ప్లానింగ్‌లో ఆయన దిట్ట. గ్రౌండ్ లెవల్ పట్టును పెంచేందుకు ఆయన సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేస్తేనే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఏర్పడుతుందని కమలనాథులు



భావిస్తున్నారు.అయితే బన్సల్ ముందున్న బాట అంత సులువేమీ కాదు. పార్లమెంట్ ఎన్నికల నాటి ప్రధాని మోదీ హవా, స్థానిక ఎన్నికలు లేదా అసెంబ్లీ పోరులో ఒకేలా పనిచేయదు. పైగా క్షేత్రస్థాయిలో బీజేపీకి బలమైన క్లస్టర్ నాయకత్వం ఉన్నప్పటికీ, వివిధ జిల్లాల్లో పార్టీ విభేదాలు, ముఠా తత్వాలు ఇంకా సవాలుగానే ఉన్నాయి. సీనియర్లు, కొత్తగా చేరిన నేతల మధ్య సమన్వయం కుదర్చడం, పార్టీ ఐక్యతను చాటడం బన్సల్ ఇద్దరు సహ ఇన్‌ఛార్జులతో కలిసి అధిగమించాల్సిన అతిపెద్ద పరిమితి. బీజేపీకి రాబోయే ఒక సంవత్సరం అత్యంత కీలకమైన టైమ్ విండో. వచ్చే ఏడాది కాలంలో పార్టీ తన శ్రేణులను ఏకీకృతం చేసి, నిరసనలతో ప్రజల్లో ఉంటూ పుంజుకోకపోతే, తెలంగాణ రేసులో నిలవడం కష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు, పాలనా విధానాలను గట్టిగా ప్రశ్నిస్తూనే, బీఆర్ఎస్ స్పేస్‌ను సొంతం చేసుకోగలిగితేనే బీజేపీకి భవిష్యత్తు ఉంటుంది. లేనిపక్షంలో మళ్లీ ప్రాంతీయ సమీకరణాలు పుంజుకునే అవకాశం ఉంటుంది.బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్‌కు డెరెక్ట్ టార్గెట్ బీజేపీనే అని బీజేపీ కేడర్ ట్రెండ్ చేస్తుంటే, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వేరు, లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు వేరని ప్రత్యర్థి పార్టీలు కౌంటర్ ఇస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ, సునీల్ బన్సల్ రీ–ఎంట్రీతో తెలంగాణ బీజేపీకి సరికొత్త పొలిటికల్ బూస్టర్ డోస్ లభించిందనడంలో సందేహం లేదు. కానీ బీజేపీ నాయకులు ఎంత మేర ఉపయోగించుకుంటారన్నదే కీలకం.

## బీజేపీకి అవసరమైన చోటే ఓట్ల చోరీ

-మొదటిపేజీ తరువాయి
జరుగుతోందని ఆరోపించిన ఆయన.. తన ఓటును కూడా తొలగించే కుట్ర జరిగిందని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపడతామని ప్రకటించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటకలో కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తుంటే.. ఇతర రాష్ట్రాల్లో అదే పరిస్థితి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ఒకే ప్రజలు ఓట్లు వేస్తున్నప్పుడు ఫలితాల్లో ఇంత వ్యత్యాసం ఎలా వస్తుందని ప్రశ్నిస్తూ.. బీజేపీ ఏ రాష్ట్రంలో గెలవాలనుకుంటే అక్కడే గెలుస్తోందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు జరుగుతోందన్నది వాస్తవమని ఆయన ఆరోపించారు. అయితే దీనిని యాంత్రికంగా రుజువు చేయలేకపోవచ్చని అన్నారు. సర్‌పై యువతలో ఆందోళన ఉందని, అందుకే జెన్‌జీ తరహా నిరసనలు రోడ్లపైకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ కాంగ్రెస్ గతంలోనూ సర్ ప్రక్రియలో 2002 ఓటర్ల జాబితాతో లింక్ చేసే నిబంధనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆయన ఒక రాజకీయ పార్టీకి మారాడన్న కారణంగానే సమస్య వస్తోందని ఆరోపించారు. సీఈసీ వ్యవహారంపై కాంగ్రెస్ ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణలోనూ ఈ ఆందోళనలను చేపట్టనున్నట్టు తెలిపారు. తనకు పదిసార్లు ఓటు వేసిన నిజామాబాద్‌లోనే తన ఓటును తొలగించేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. కుట్రపూరితంగా నోటీసులు ఇచ్చారని అన్నారు. లౌకికవాదుల ఓట్లను తొలగించే ప్రక్రియ జరుగుతోందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి సీఈసీపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి
డిజైన్లను ఖరారు చేశాం.అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు తీసుకెళ్తాం. పుణేలోని సీడబ్ల్యూపీఆర్ఎస్‌లో డిజైన్లపై శాస్త్రీయ నమూనా పరీక్షలు నిర్వహిస్తాం. ఎన్‌డీఎస్ఏ అభ్యంతరాలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకున్నాం. గ్రౌటింగ్ ద్వారా మూడు బ్యారేజీల పునాదుల బలోపేతం చేస్తాం. స్టిల్లింగ్ బేసిన్ల పొడిగింపు, కొత్త కట్–ఆఫ్ వాల్స్ నిర్మాణం చేపడతాం. పునాదుల స్థిరత్వం, నీటి చౌరబాటు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సాంకేతిక అనుమతులు రాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. పునరుద్ధరణ పనుల వ్యయ అంచనాలను సిద్ధం చేస్తున్నాం. బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన డిజైన్లను అక్టోబర్ 5న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి సమర్పించనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. 2027 వర్షాకాలం నాటికి ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. బ్యారేజీల భద్రత, పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. పునరుద్ధరణ పనుల్లో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు నిర్వహిస్తాం. తాత్కాలిక మరమ్మతులు కాదు.. దీర్ఘకాలం మన్నేలా పునరుద్ధరణ చేపడతాం. పునరుద్ధరణ పూర్తయి భద్రతా అనుమతులు వచ్చాకే బ్యారేజీల నిర్వహణ చేపడతాం' అని ఉత్తమ్ తెలిపారు.

## తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఐలమ్మ నిలువెత్తు రూపం

-మొదటిపేజీ తరువాయి
నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్ వెల్లడించారు. ఐలమ్మ ఆశయాల సాధనే ధ్యేయంగా తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో మహిళా, శిశు సంక్షేమంతో పాటు రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేశామని తెలిపారు. కులవృత్తులకు పునరుజ్జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని మహోన్నతంగా నిలబెట్టామని, ఆనాడు తాము సాధించిన ప్రగతి నేడు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## ఇక కౌశిక్ రెడ్డి వంతు

**కరీంనగర్ :** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అస్త్రంగా చేసుకుని సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయించడంలో బీఆర్ఎస్ అధిష్ఠానం విజయం సాధించింది. ఇప్పటికి బీఆర్ఎస్ అధికారికంగా



మూడు సీట్లను కోల్పోయింది. ఇద్దరు ఎమ్మెల్యేలు చనిపోయారు. మూడో ఎమ్మెల్యే అనర్హతకు గురయ్యారు. మరో ఎమ్మెల్యేను కూడా తగ్గించేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా అనర్హత అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. ఒకే దెబ్బకు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు తీసుకొచ్చి బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టాలన్నది రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్లాన్‌గా కనిపిస్తోంది.శాసనసభ సమావేశాల్లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే శాసనసభ ప్రివిలేజ్ కమిటీ విచారణను ముమ్మరం చేసింది. సభా మర్యాదలు ఉల్లంఘించడం, అసెంబ్లీ సాక్షిగా తోటి సభ్యుడిని అవమానించేలా ప్రవర్తించడంపై కమిటీ నివేదికను సిద్ధం చేస్తోంది. ప్రివిలేజ్ కమిటీ ఇచ్చే సిఫారసుల ఆధారంగా కౌశిక్ రెడ్డిపై శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు లైన్ క్లియర్ అవుతోంది. సభా నియమావళి, శాసనసభ అంతర్గత క్రమశిక్షణ వ్యవహారాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 212 ప్రకారం కోర్టులు నేరుగా జోక్యం చేసుకోలేవన్నది న్యాయ నిపుణుల స్పష్టమైన అభిప్రాయం.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ సరిగ్గా ఇలాంటి సంప్రదాయమే నడిచింది. ఉమ్మడి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో హెడ్‌ఫోన్స్ విసిరేశారన్న కారణంతో కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలను రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. న్యాయస్థానాలు సైతం శాసనసభాపతి నిర్ణయాధికారాల పరిధిని పరిగణనలోకి తీసుకుంటూ తీర్పులు ఇచ్చాయి. ఇప్పుడు అదే అస్త్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరగేసి ప్రయోగించేందుకు పూర్తి కసరత్తు చేస్తోంది. దానం నాగేందర్ కేసులో టెన్త్ షెడ్యూల్ నిబంధనలతో కోర్టుల ద్వారా బీఆర్ఎస్ ముందడుగు వేస్తే, కౌశిక్ రెడ్డి విషయంలో అసెంబ్లీ విశేషాధికారాల కమిటీ నివేదిక ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పగను తీర్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది.ఒకవేళ కౌశిక్ రెడ్డిపై అనర్హత వేటు పడితే.. తెలంగాణలో కేవలం ఖైరతాబాద్ మాత్రమే కాకుండా హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఒకవైపు హైదరాబాద్ నగరంలో దానంపై వచ్చిన తీర్పును రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తెలియక బీఆర్ఎస్ తలమునకలవుతుండగా, మరోవైపు కరీంనగర్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజూరాబాద్ స్థానంలోనూ ఉపఎన్నికకు వెళ్లాల్సి రావడం గులాబీ పార్టీకి శరాఘాతమే అవుతుంది. దూకుడు ప్రదర్శిస్తున్న కౌశిక్ రెడ్డిని కట్టడి చేయడంతో పాటు, ఆ స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుని బీఆర్ఎస్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అంతిమంగా, దానంపై వేటు వేయించి సంబరపడేలోపే.. హుజూరాబాద్ రూపంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ డబుల్ షాక్ ఇవ్వడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.



# తెలుగులో వస్తున్న 'డోరతీ'

ఇటీవల విడుదలై తమిళంలో మంచి ఆదరణ సొంతం చేసుకున్న క్రైమ్ డ్రామా 'డోరతి' తెలుగులో రానుంది. కీర్తి సురేష్, సనంత్, రిషికాంత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు పొందింది. కులం, హింస, పురుషాధిక్య భావజాలంతో సాగే ఈ గ్రామీణ కథాంశమిది. ఇద్దరు స్నేహితుల చుట్టూ నడిచే ఈ కథలో.. డోరతి అనే మహిళ ప్రవేశించి వారి జీవితాల్ని ఎలా ప్రభావితం చేసిందన్నదే సినిమా ఇతివృత్తం. ఇందులో కీర్తి సురేష్ స్క్రీన్‌స్పేస్ తక్కువే అయినప్పటికీ హింస నుంచి మనుషుల్ని పరివర్తన వైపు నడిపించే మహిళగా కథాగమనంలో కీలకంగా ఉంటుంది. రానాకు చెందిన స్పిరిట్ మీడియా సంస్థ తెలుగులో ఈ సినిమా హక్కుల్ని దక్కించుకుంది. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# ధనుష్ ద్విభాషా చిత్రం



కోలీవుడ్ స్టార్స్ ధనుష్, సూర్యలతో సార్, విశ్వనాథ్ అండ్ సన్స్ వంటి బ్లాక్‌బస్టర్స్‌ని అందించిన సితార ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ.. మళ్లీ ధనుష్ హీరోగా ఓ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ధనుష్ కెరీర్‌లో 56వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి విజయ్ బి.కుమార్ దర్శకత్వం వహించనున్నారు. కన్నప్ప, బ్లాస్ట్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ కథానాయిక. సాయి అభ్యంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటన విడుదల చేశారు.

# గాంధీ జయంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!




కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల రాసిన అద్భుతమైన పాటలకు సునద్ గౌతమ్ అందించిన స్వరాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే మార్కెట్లోకి విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, టీజర్ మరియు ట్రైలర్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించింది. విజువల్స్ పరంగా సినిమాను అత్యంత సుందరంగా మలిచిన రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ వర్క్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటకలో సాధించిన ఘనవిజయం తరహాలోనే తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రేమకథా చిత్రాన్ని ఆదరిస్తారని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఓటీటీ హిట్.. ఆత్మరక్షణ అవసరం

నేటి సమాజంలో జరుగుతున్న కొన్ని దురదృష్టకర సంఘటనలు ఆడపిల్లల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అమ్మాయిని బయటికి పంపించడమంటే.. ప్రమాదంలోకి నెట్టడమేనని భావించేలా చేస్తున్నాయి. దాంతో, చాలావరకు వారితో ఎవరో ఒకరిని తోడుగా పంపించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలను నేర్పించాల్సిన అవసరాలను కూడా నొక్కి చెబుతున్నాయి. ఇదే పాయింట్ ఆధారంగా మలయాళంలో తెరకెక్కిన చిత్రం 'తుడక్కమ్'. అంటే.. ఆరంభం! మలయాళ అగ్రనటుడు మోహన్‌లాల్ తనయ విస్మయ మోహన్‌లాల్ వెండితెరకు పరిచయమైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా 'జియో హాట్ స్టార్' వేదికగా తెలుగులో స్ట్రీమింగ్‌కు వచ్చింది. మీనూ (విస్మయ మోహన్‌లాల్) అనే అమ్మాయి చుట్టూ తిరిగే సర్వైవల్ థ్రిల్లర్ కథ ఇది. ఆమె తండ్రి రవి బాల చంద్రన్ (సాయికుమార్) విలేజ్ ఆఫీసర్‌గా పనిచేస్తుంటాడు. అతని రెండు కాళ్లూ చచ్చుబడి పోవడం వల్ల, వీల్‌చైర్‌లో కూర్చునే విధులు నిర్వహిస్తుంటాడు. తల్లిలేని బిడ్డ కావడంతో మీనూను చాలా గారాబంగా పెంచుతాడు. వీళ్ల ఇల్లు ఊరికి దూరంగా ఉంటుంది. అక్కడికి దగ్గర్లో జోసెఫ్ మాస్టర్ ఇల్లు తప్ప.. మరెవరూ ఉండరు. మీనూ ఓవైపు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే, మరోవైపు అదే ఊళ్లో చిన్న పిల్లలకు మార్షల్ ఆర్ట్సులో శిక్షణ ఇస్తూ ఉంటుంది. ధైర్య సాహసాలతోపాటు ఎదుటివారికి సాయం చేయడంలోనూ ఎప్పుడూ ముందుంటుంది. అలాంటి మీనూ.. ఒకరోజు ఎగ్జామ్ రాయడానికి స్నేహితురాలు ప్రియతో కలిసి సమీపంలోని పట్టణానికి వెళ్తుంది. కానీ, రాత్రయినా ఇంటికి తిరిగి రాదు. రవి ఫోన్ చేసి మాట్లాడితే.. ట్రాఫిక్‌లో ఇరుక్కున్నానని చెబుతుంది. ఫోన్‌లో మాట్లాడుతూనే.. ఎవరితోనో గొడవ పడుతుంది. ఆ మాటలు ఫోన్‌లోనే వింటాడు రవి. మళ్లీ కాల్ చేస్తే.. ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. దాంతో, కూతురు ఆపదలో పడిందని ఆందోళనకు గురవుతాడు. తోడుగా వెళ్లిన ప్రియ కూడా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మరింత టెన్షన్ పడతాడు. అసలు మీనూ ఎవరితో గొడవ పడింది? ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నది? అందులోంచి ఎలా బయటపడ్డది? ఈమధ్యలో మాస్టర్ (మోహన్ లాల్) ఎవరు? అతనికి, మీనూకి మధ్య ఉన్న అనుబంధం ఏంటి? అసలు.. మీనూ మిస్సింగ్ వెనక ఉన్న కథ ఏంటి? అది తెలియాలంటే.. సినిమా చూడాల్సిందే!

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512